ప్రజాశక్తి

శనివారం 27 మే 2023

8 పేజీలు

విశాఖపట్నం అనకాపల్లి

జెడ్‌పి నిధులపై కోల్డ్ వార్..!

ఇటీవల జరిగిన జెడ్‌పి సమావేశంలో కానరాని ఎమ్మెల్యేలు (ఫైల్‌ఫొటో)

- సమావేశానికి రాని ఎమ్మెల్యేలు
- బయటపడ్డ అసంతృప్తులు

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోని గ్రామీణ ప్రాంత ఎమ్మెల్యేల తీరుపై జెడ్‌పిటిసిలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జిల్లా పరిషత్ సాధారణ నిధుల కేటాయింపులో అధికార పార్టీ ఎమ్మెల్యేల జోక్యంపై వారు అభ్యంతరం తెలుపుతున్నారు. జెడ్‌పి సాధారణ నిధులను 2021-22లో రూ.15 లక్షలు, 2022-23లో రూ.13 లక్షలు చొప్పున జెడ్‌పిటిసిలకు ఛైర్‌పర్సన్ సుభద్ర కేటాయించారు. జెడ్‌పి సాధారణ నిధులనైనా కేటాయించాలని జెడ్‌పిటిసిలు కోరడంతో ఆ రెండేళ్లలో 28 లక్షలను ఒక్కొక్క జెడ్‌పిటిసికీ ఆమె కేటాయించారు. జెడ్‌పి నిధులను ఇలా వీరికి కేటాయించడం ఎమ్మెల్యేలకు ఇష్టంలేదు. తమ చేతుల మీదుగా ఖర్చు చేయాలని కొందరు ఎమ్మెల్యేలు పట్టుబడుతున్నారు. జెడ్‌పి ఛైర్‌పర్సన్ నిర్ణయంతో మండలంలోని రోడ్లు, కాలువలు, అంగన్‌వాడీ భవనాలు, బోర్లు, శ్మశాన వాటికలు, రచ్చబండల అభివృద్ధి వంటి చిన్న చిన్న పనులకు నిధుల కోసం ఎమ్మెల్యే, ఎంపీలపై ఆధారపడకుండా, కేటాయించిన నిధులను ప్రాధాన్యతను బట్టి వినియోగించే అవకాశం జెడ్‌పిటిసిలకు లభించింది. ఇక్కడే ఎమ్మెల్యేలు, జెడ్‌పిటిసిల మధ్య కోల్డ్‌వార్ ప్రారంభమైంది. జెడ్‌పి నిధులను తమ ద్వారా ఖర్చు చేయాలని ఎమ్మెల్యేలు పట్టుబడుతుండగా, చిన్నచిన్న పనులు చేసేందుకు కూడా నిధుల్లేకపోతే ప్రజల్లో తమకేం విలువ ఉంటుందని జెడ్‌పిటిసిలు ప్రశ్నిస్తున్నారు. జెడ్‌పిటిసిలకు నిధులు కేటాయించడంపై ఛైర్‌పర్సన్ సుభద్రపై కొంతమంది ఎమ్మెల్యేలు గుర్రుమంటున్నారు. జెడ్‌పి నిధులపై ఎమ్మెల్యేలు, ఛైర్‌పర్సన్ మధ్య సాగుతున్న అంతర్గతపోరు ఈ నెల 23న జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యేలు గైర్హాజరవడంతో బయటపడింది. మా మధ్య నిధులకు సంబంధించి వివాదమేదీలేదని జెడ్‌పిటిసిలు చెబుతున్నప్పటికీ, తమ మాట వినకుండా వారికి నిధులు కేటాయించడంతో సమావేశానికి రాకుండా ఎమ్మెల్యేలు నిరసన తెలిపారన్న ప్రచారం జోరుగా సాగుతోంది.

జెడ్‌పి సాధారణ నిధులు ఎమ్మెల్యేల ద్వారా ఖర్చు చేయాలని యలమంచిలి, భీమిలి ఎమ్మెల్యేలు యువి.రమణమూర్తి రాజు (కన్నబాబు), ముత్తంశెట్టి శ్రీనివాసరావు గట్టిపట్టు పడుతున్నట్లు తెలిసింది. వీరికి మరో ముగ్గురు ఎమ్మెల్యేలు తోడైనట్లు ప్రచారం సాగుతోంది. ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రి బూడి ముత్యాలనాయుడు, ప్రభుత్వ విప్ ధర్మశ్రీ మినహా మిగిలిన ఎమ్మెల్యేలెవరూ ఇటీవల జరిగిన జిల్లా పరిషత్ సమావేశానికి హాజరుకాలేదు. జిల్లా పరిషత్ సమావేశానికి గ్రామీణ ప్రాంత ఎమ్మెల్యేలెవరూ హాజరుకాకపోవడం ఇదే మొదటసారి. దీనికి జెడ్‌పి నిధుల కేటాయింపుపై కొంతకాలంగా జరుగుతున్న కోల్డ్‌వార్ కారణమని తెలుస్తోంది.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మల్లికార్జున

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ

జిల్లాలో పరిశ్రమల ప్రోత్సాహానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో చేయూతనందిస్తోందని, ఆ విషయాన్ని అందరికీ తెలియజేసి జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున సూచించారు. శుక్రవారం ఉదయం ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్‌పోర్టు ప్రమోషన్ కమిటీ సమావేశం ఆయన అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందివ్వాలన్నారు. సింగిల్ డెస్క్ పోర్టల్‌లో పెండింగ్ కేసులను గడువులోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ 2015-20, 2020-23 కింద 57 క్లెయిములకుగాను రూ.4.21 కోట్లు మంజూరయ్యాయన్నారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చేవారికి అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన పారిశ్రామిక విధానం 2023-27ను మిగతా 2లో..

30న యుపిఎస్‌సిపై అవగాహన సదస్సు

వార్త 2లో..

రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి

వార్త 2లో..

'జగనన్నకు చెబుదాం' విజ్ఞప్తులను పరిష్కరించాలి

వార్త 2లో..

డిజిటల్ పాపులేషన్ క్లాక్ ప్రారంభంలో ఎస్ఆర్.మీనా తదితరులు

డిజిటల్ పాపులేషన్ క్లాక్ ప్రారంభం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఆంధ్ర విశ్వవిద్యాలయంలో డిజిటల్ పాపులేషన్ క్లాక్ సేవలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఎయు పాపులేషన్ రీసెర్చ్ సెంటర్, భారత ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా ఈ క్లాక్ సేవలను అందుబాటులోకి తెచ్చాయి. 10 సెకండ్లకు ఒకసారి అప్డేట్ అవుతూ దేశ, రాష్ట్ర జనాభాలను ఈ డిజిటల్ పాపులేషన్ క్లాక్ తెలియజేస్తుంది. భారత మిగతా 2లో..

ఇఎస్ఐ ఆసుపత్రిలో..

మెరుగైన వైద్యం కోసం ధర్నా

ప్రజాశక్తి - ములగాడ : మల్కాపురంలోని ఇఎస్ఐ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలని సిఐటియు విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం హాస్పిటల్ వద్ద ధర్నా నిర్వహించారు. దీనికి పెద్ద సంఖ్యలో హాజరైన కార్మికులనుద్దేశించి సంఘం జిల్లా అధ్యక్షులు కెఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ మల్కాపురం ఇఎస్ఐ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందడం లేదన్నారు. స్టీల్‌ప్లాంటు సహా వివిధ పరిశ్రమల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ప్రమాదానికి గురై చికిత్స కోసం మల్కాపురంలోని ఇఎస్ఐ ఆసుపత్రికి వస్తే నిరాశే మిగులుతోందన్నారు. మెడికల్ లేబొరేటరీ, ఎక్స్‌రే, స్కానింగ్, ప్రాథమిక పరీక్షలు కూడా కరువయ్యాయన్నారు. కాంట్రాక్టు కార్మికుల నుంచి వేల కోట్ల రూపాయలు ప్రభుత్వాలకు ఇఎస్ఐ కోటా కింద చేరుతున్నా సౌకర్యాలు కల్పించకపోవడం శోచనీయమన్నారు. మల్కాపురం ఇఎస్ఐ ఆసుపత్రిలో వైద్య పరికరాలు లేకపోవడంతో డ్యూటీ డాక్టర్లు సాధారణ ప్రజలతో నిత్యం రద్దీగా ఉండే కెజిహెచ్‌కు రిఫర్ చేస్తున్నారని, ఇది తీవ్ర అన్యాయమని అన్నారు. కార్మికులు తమ సొంత డబ్బులు మిగతా 2లో..

ఆసుపత్రి ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

మొదటి పేజీ తరువాయి..

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

ప్రవేశపెట్టిందన్నారు. ఈ పాలసీ ఆపరేషన్ గైడ్‌లైన్స్ త్వరలో విడుదలవుతాయన్నారు. పిఎంఇజిపి పథకం కింద పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చేవారికి రుణాలు అందించి బ్యాంకర్లు చర్యలు చేపట్టాలని కోరారు. ఇఎస్ఐ ఆసుపత్రి నిర్మాణ పనులను సత్వరం ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. నిర్ణీత సమయంలో పరిశ్రమలు స్థాపించలేని ఎస్‌సి, ఎస్‌టి యూనిట్ల వారికి జిఒ ఎమ్ఎస్ 7 ప్రకారం భూ కేటాయింపు చర్యలను నూతన పారిశ్రామికవాడలో జరపాలన్నారు. ఆటోనగర్‌లో పరిశ్రమలకు మంచినీటి పనులను వారంలోగా పూర్తి చేయాలని జివిఎంసి అధికారులను ఆదేశించారు. మధురవాడ ఐటి పార్కుకు ఐలా స్టేటస్ మంజూరు చేసినట్టు తెలిపారు. అగనంపూడి ఇండస్ట్రియల్ పార్కుకు అదనంగా ఐదు మెగావాట్ల ట్రాన్స్‌ఫార్మర్‌ను స్థాపించామన్నారు. కోవిడ్ వల్ల నష్టపోయిన పరిశ్రమలకు కేంద్ర ప్రభుత్వం ఆర్ఎఎంపి ప్రోగ్రాం ద్వారా చేయూతనిచ్చిందన్నారు. కొత్తగా ఎక్స్‌ప్లోజివ్ లైసెన్సును పొందేందుకు lsda.peso.gov.in వెబ్‌సైట్‌ను రూపొందించామన్నారు. ఆటోనగర్‌లో ఆర్ఒబి నిర్మాణానికి ఫైనాన్స్ డిపార్టుమెంట్ క్లియరెన్స్ ఇచ్చిందని, ప్రధాన మంత్రి సేతు బంధన్ పథకం కింద ఆర్ఒబి నిర్మాణానికి టెండర్ పిలిచి త్వరితగతిన పనులు ప్రారంభించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సిహెచ్.గణపతి, ఐలా కమిషనర్ సూర్యనారాయణ, ఎపిఐఐసి డిప్యూటీ జెడ్ఎం టి.జయబాబు, ఎపి ట్రాన్స్‌కో, జివిఎంసి, వ్యవసాయ, మత్స్యశాఖ, అగ్నిమాపక, టౌన్ ప్లానింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, పరిశ్రమల అసోసియేషన్ సభ్యులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం కోసం ధర్నా

వెచ్చించి ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థిక కష్టాలు అనుభవిస్తున్నారన్నారు. సూపర్ స్పెషాలిటీ, సెకండరీ కేర్ రెఫరల్ సదుపాయాన్ని వెంటనే విశాఖ నగరంలోని ఒకే ఆసుపత్రిలో ఏర్పాటు చేయాలన్నారు. ఇఎస్ఐ చట్ట ప్రకారం అన్ని డిస్పెన్సరీల్లో తగినంత సిబ్బంది, అన్ని రకాల వైద్య సదుపాయాలు, మందులు ఉండాలన్నారు. మల్కాపురం గాంధీ గ్రాంలోని ఇఎస్ఐ ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్, టిబి వార్డులను వెంటనే ప్రారంభించాలన్నారు. ఇన్ పేషెంట్లకు డైట్ సదుపాయం కల్పించాలని, సూపర్ స్పెషాలిటీ సేవలు అందించాలని అన్నారు. కార్డియాలజీ, న్యూరాలజీ, యూరాలజీ విభాగాల్లో వైద్యులను నియమించి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అనంతరం ఇఎస్ఐ ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ధర్నాలో సిఐటియు మల్కాపురం జోన్ అధ్యక్షులు కె.పెంటారావు, జోన్ నాయకులు పి.పైడిరాజు, స్టీల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్ష, కార్యదర్శులు నమ్మి రమణ, శ్రీనివాసరావు, బిటి.రాజు, కె.రమణ, బి.రాంబాబు, డి.రాజేష్, వెంకటేష్, అధిక సంఖ్యలో హెచ్‌పిసిఎల్, జివిఎంసి, షిప్‌యార్డు, గొడౌన్ కార్మికులు పాల్గొన్నారు.

డిజిటల్ పాపులేషన్ క్లాక్ ప్రారంభం

ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ జనరల్ (స్టాటస్టిక్స్) ఎస్ఆర్.మీనా, ఎయు విసి ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డిలు ఈ డిజిటల్ క్లాక్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మీనా మాట్లాడుతూ విద్యార్థులు, పరిశోధకులతో పాటు సామాన్యులకు దేశ జనాభా పెరుగుదలపై అవగాహన కల్పించేందుకు ఈ డిజిటల్ క్లాక్ సేవలను ప్రారంభించినట్లు తెలిపారు. ఎయు పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ ద్వారా మంత్రిత్వ శాఖకు అందుతున్న సేవలు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. రాబోయే రోజుల్లో ఎయు సెంటర్‌కు మరిన్ని ప్రాజెక్టులను అందించడంతో పాటు కేంద్రంలో ఉద్యోగుల సంఖ్య పెంచనున్నట్లు వెల్లడించారు. విసి ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ 1977 నుంచి ఎయు పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ ద్వారా సమాజానికి విలువైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ విభాగానికి చెందిన ఆచార్య సిఆర్.రావుకు నోబుల్‌కు సమానమైన అవార్డు లభించిందన్నారు. కార్యక్రమంలో ఎయు రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె.శ్రీనివాసరావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రాజేంద్రప్రసాద్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎ.నరసింహారావు, ఎయు పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ గౌరవ సంచాలకులు ఆచార్య బి.మునిస్వామి, ఆచార్య షారోన్ రాజు పాల్గొనానరు.

30 నుంచి వెంకటేశ్వర స్వామి తిరు కల్యాణోత్సవాలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : పోర్టు ఏరియాలోని శ్రీ శృంగమణి పర్వతంపై వెలసిన శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వరస్వామి తిరు కల్యాణోత్సవాలు ఈ నెల 30 నుంచి వచ్చే నెల 5 వరకూ జరుగుతాయని దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ ఎన్.సుజాత, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్.శ్రీనివాసరావు తెలియజేశారు. శుక్రవారం దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో ఉత్సవాల కరపత్రాలను ఉప కమిషనర్ సుజాత, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు ఎస్.శ్రీనివాసరావు, ఎ.జగన్నాధరావులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీన సాయంత్రం ఆరున్నర గంటలకు శ్రీ స్వామివారి కల్యాణోత్సవం జరుగుతుందన్నారు. జూన్ 1న స్వామి వారు గరుడ వాహనంపై ఊరేగుతారన్నారు. 3న మధ్యాహ్నం 4 గంటలకు శ్రీ స్వామివారి తెప్పోత్సవం జరుగుతుందని, 5న శ్రీ పుష్పయాగం, తీర్థ ప్రసాద గోష్టితో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. స్వామివారి కల్యాణంలో పాల్గొన్న భక్తులు రూ.1116 చెల్లించాలని ఇఒ శ్రీనివాసరావు తెలిపారు. జూన్ 10న మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నదానం జరుగుతుందని తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జిల్లాలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి, నిబంధనలను కచ్చితంగా అమలు చేసి రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నివారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున అధికారులకు సూచించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై సంబంధిత ప్రభుత్వ శాఖలు సత్వరమే చర్యలు చేపట్టాలన్నారు. షీలానగర్ నుంచి సబ్బవరం వరకు తలపెట్టిన పనులను ఆగస్టులోపు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా రహదారి భద్రతా కమిటీ సమావేశంలో గుర్తించిన రూ.28 కోట్ల విలువైన పనులకు రూ.21 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. తెలుగుతల్లి ఫ్లైఓవర్‌పై వాహనాల రాకపోకలు అధిక వేగంతో ఉన్నాయని, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్ఎడి ఫ్లైఓవర్‌పై ద్విచక్ర వాహనాల నిషేధం దిశగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. జిల్లాలో రద్దీ ప్రాంతాల్లోగల కమర్షియల్ కాంప్లెక్స్‌ల్లో సెల్లార్ పార్కింగ్ తప్పనిసరిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ, ఉప రవాణా కమిషనర్ జిసి.రాజారత్నం, ఎసిపి రాజీవ్, జివిఎంసి ఎస్ఇ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

30న యుపిఎస్‌సిపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : యుపిఎస్‌సి సివిల్ సర్వీస్ పరీక్షలపై జరుగనున్న అవగాహన సదస్సును యువత సద్వినియోగం చేసుకోవాలని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో సదస్సు పోస్టర్‌ను అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం కార్యదర్శి డాక్టర్ బి.గంగారావు, అల్లూరి స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె.అభిమన్యుతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత పరీక్షలపై అపోహలు వీడి ముందుకు సాగాలని కోరారు. ఈ నెల 30న అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జరుగనున్న యుపిఎస్‌సి సదస్సులో విద్యార్థులు పాల్గొని అవగాహన పెంచుకోవాలన్నారు. యువతకు మేలు చేసే కార్యక్రమాలకు తన ప్రోత్సాహం ఉంటుందన్నారు.

సదస్సు పత్రాన్ని ఆవిష్కరిస్తున్న సాయికాంత్‌వర్మ, చిత్రంలో గంగారావు

డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ సదస్సు సందర్భంగా విశాఖపట్నం నుంచి సివిల్స్‌కు ఎంపికైన కె.సాహిత్య, ఎన్.ఆశ్రితలను సన్మానించనున్నట్టు తెలిపారు.

ఈ-శ్రమ్‌తో మేలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : అసంఘటిత రంగ కార్మికులకు ఈ - శ్రమ్‌తో ఎంతో మేలు జరుగుతుందని విశాఖ సహాయ కార్మిక కమిషనర్ సర్కిల్ - 2 బుద్ధ మునిస్వామి శుక్రవారం తెలిపారు. జిల్లాలోని పలు సంస్థలు, దుకాణాల్లో ఈ-శ్రమ్‌లో నమోదుకాని అసంఘటిత కార్మికులను గుర్తించి లబ్ధి చేకూరేలా చేస్తున్నామన్నారు. ఈ నమోదుకు ఎటువంటి రుసుమూ చెల్లించనవసరం లేదన్నారు. ఈ-శ్రమ్ కార్డు పొందిన కూలీలు దేశంలో ఎక్కడైనా ఉపాధి పొందడం తేలికని తెలిపారు. డేటాబేస్‌లో వారికి సంబంధించిన సమాచారమంతా ఉంటుందన్నారు. ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదైన కార్మికుడికి రూ.2 లక్షల ప్రమాద బీమా కవరేజీ ఉంటుందని తెలిపారు. పోర్టల్‌లో నమోదైన కార్మికుడు ప్రమాదానికి గురైనా, మరణం లేదా పూర్తి అంగవైకల్యం సంభవించినా రూ.2 లక్షల మొత్తం ఇస్తారన్నారు. అదే సమయంలో కార్మికుడు పాక్షికంగా అంగవైకల్యం కలిగి ఉంటే ఈ బీమా పథకం కింద లక్ష రూపాయలకు అర్హులన్నారు.

కూలి రేట్లు పెంచండి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఆర్‌టిసి కార్గో లైసెన్సు కళాసీల కూలిరేట్లను తక్షణం పెంచాలని ఎపిఎస్ ఆర్‌టిసి లైసెన్సుడ్ పోర్టర్స్ కార్మిక సంఘం (ఎఐటియుసి) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పడాల రమణ డిమాండ్ చేశారు. పలు సమస్యలపై శుక్రవారం ఆర్‌టిసి రీజనల్ మేనేజర్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి ఆయన ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూలి రేట్ల కాలపరిమితి ముగిసి ఆరు మాసాలు అయిందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా నూతన ఒప్పందం చేయాల్సిన ఆర్‌టిసి పిడిటి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలిపారు. లైసెన్స్‌డ్ పోర్టర్లకు పిఎఫ్, ఇఎస్ఐ, పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. వీరందరినీ నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి, పని భద్రత కల్పించాలన్నారు. అనంతరం ఆర్ఎం అప్పలరాజుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కోటాను ఆనంద్, ఎఐటియుసి నాయకులు అడ్డూరి శంకర్, కార్మికులు కె.సత్యనారాయణ, రాముడు, అక్కునాయుడు, ఆర్.అప్పలనాయుడు పాల్గొన్నారు.

'జగనన్నకు చెబుదాం' విజ్ఞప్తులను పరిష్కరించాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిష్కరించాలని మున్సిపల్ అడ్మిని స్ట్రేటివ్ కమిషనర్ పి.కోటేశ్వరరావు అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జునతో కలిసి శుక్రవారం జిల్లాలో 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

CHANGE OF NAME

VUPPALAPATI NARAYANA MURTY (Old Name) S/o. VSN Chowdary residing at D.No. 6-82, Nadi Street, Vadisaleru Village Rangampeta Mandal Eastgodavari District Name from **VUPPALAPATI NARAYANA MURTY** (Old Name) to **VUPPALAPATI NARAYANA MURTHY** (New Name) hence forth I am being called as **VUPPALAPATI NARAYANA MURTHY (New Name)**, S/o. VSN Chowdary for all purpose

మహారాజశ్రీ అనకాపల్లి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. 15/2022 O.S. 175 / 2015

Between:
Karri Gangi Reddy ... D.Hr
And:
Killadi Appala Raju ... J.Dr.

వేలం ప్రకటన

పై నెంబరు అమలు మొత్తం సొమ్ము బాకీ రాబట్టే నిమిత్తం జె.డి.ఆర్. తాలూకా దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థి వేలం కోరి డి.హెచ్.ఆర్ పై నెంబరున అమలు దాఖలు చేసి ఆర్డరు పొందిరి. కావున సదరు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థి వేలం కొరకు 15-06-2023 తేదీకి వాయిదా కలదు. కావలసిన వారు పై కోర్టులో తే:**15-06-2023దీని ఉదయం గం. 10-30 ని॥లగాయితూ** జరుగబోవు బహిరంగ వేలంలో పాల్గొని పాట పాడుకొనవచ్చును. యింకను వివరములు కావలసినచో డిహెచ్‌ఆర్ అడ్వకేటు గారి ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

విశాఖపట్నం రెవెన్యూ డివిజన్ మునగపాక మండలం రాజుపేట అగ్రహారం పంచాయితీ రాజుపేట అగ్రహారం గ్రామం 1B.Patta No. 40 G.Matta S.No. 291/4 to an extant of Ac. 0-24 Cants and consistad one newly RCC Building in the above extent Mumagapaka Mandal Anakapalle District Registry, Visakhapatnam District and bounded as follows:
East : Road
West : Land of Saripalli Simhachalam and others
South : Land of Killadi Kumari and others
North : Land of Saripalli Damullu and others
DHr Value : Rs. 8,00,000/-
Amin Vale : Rs. 20,00,000/-
Market Value : Rs. 10,06,400/-
G.NAGESWARA RAO
Advocate fo D.Hr. Anakaplle.

కాలువల పరిశీలన

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : బీచ్ పరిసర ప్రాంతాలలో వర్షపు నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన బీచ్ రోడ్డులోని కోస్టల్ బ్యాటరీ వద్ద ప్రధాన కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రధాన కాలువల్లో నెలకు రెండు సార్లు పూడికలు తొలగించాలని జోనల్ కమిషనర్‌ను ఆదేశించారు. భూగర్భ డ్రెయినేజీని కూడా శుభ్రపరచాలన్నారు. అనంతరం ఆయన ఫారెస్ట్ ఆఫీసర్ అనంత శంకర్‌తో కలిసి వైఎస్ఆర్ వ్యూ పాయింట్, సాగర్‌నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారి బి.సురేష్ కుమార్, పర్యవేక్షక ఇంజినీర్ శ్యాంసన్ రాజు, అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, జోనల్ కమిషనర్ శివప్రసాద్ పాల్గొన్నారు.

తూర్పు నౌకాదళం వైస్ అడ్మిరల్ ట్యుటికోరన్ పోర్టు సందర్శన

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

తూర్పునౌకాదళం వైస్ అడ్మిరల్ బిశ్వజిత్ దాస్‌గుప్తా శుక్రవారం ట్యుటికోరన్ పోర్టును సందర్శించారు. అక్కడ పోర్టు ఛైర్మన్ టికె రామచంద్రన్, మేనేజిమెంట్ టీంతో సమావేశమయ్యారు. ఇన్ఎసి రియర్ అడ్మిరల్ మనీష్ శర్మ, మరో రియర్ అడ్మిరల్ నవి ధింగ్రా పాల్గొన్నారు. ట్యుటికోరన్ పోర్టు సాధించిన ప్రగతిని వల్లియప్పన్ ఓలంగనాధన్ చిదంబరం పిళ్ళై వివరించారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనంపై తెలియజేశారు ట్యుటికోరన్ పోర్టులో మౌలిక వసతులు, పంబన్ చానల్ విస్తరణపైనా చర్చించారు. మౌలిక వసతుల కల్పన ద్వారా పోర్టులు సాధించే ప్రగతి, తీర భద్రతలో నావికాదళం నిర్వహిస్తున్న పాత్రపై చర్చలు జరిపారు.

స్పందనకు 9 ఫిర్యాదులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి పరిధిలోని ఎనిమిది జోన్లలో ఉన్న పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక స్పందన కార్యక్రమానికి 9 ఫిర్యాదులు అందాయి. జివిఎంసి చీఫ్ సిటీ ప్లానర్ బి.సురేష్‌కుమార్, డిసిపి-1 కె.పద్మజ అర్జీలను స్వీకరించారు.

IN THE HON'BLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM

A.S.14/2020

Between:
Sk. Begam ...Appellant
And:
Marri Dasu & 21 others ...Respondents

NOTICE

To,
R-14: K. Kanaka Mahalakshmi, W/o. Srinu, aged about 27 years, Gnanapuram, Visakhapatnam.
R-15: K. Chinnamma, W/o. Kamalakar, aged about 24 years, Gnanapuram, Visakhapatnam.
R-16: Marri Ratnam, D/o. Surla Marri Dasu, D.No.33-6-11, Allipuram, Visakhapatnam.
R-17: S.A. Rahaman, W/o. Late Rahaman, Muslim, aged about 45 years, D.No.33-6-41/1, Allipuram, Visakhapatnam.
R-18: S.A. Perisaheb, S/o. Late Rahaman, Muslim, aged about 40 years, Rest -do-
R-19: S. Mossaiah, S/o. Late Rahaman, Muslim, aged about 32 years, Rest -do-
R-20: Sk. Mohad, S/o. Late Rahaman, Muslim, aged about 27 years, Rest -do-
R-21: B. Yerramma, W/o. Late Narayana, aged about 43 years, D.No.32-6-32/4, Allipuram, Visakhapatnam.
R-22: B. Apparao, S/o. Late Narayana, aged about 27 years, Rest-do-

Please take notice that the above named appellant filed the above appeal against the decree and judgment of the learned Hon'ble Court of I Addl. Senior Civil Judge, Visakhapatnam dated 31-10-2019 made in O.S. 146/1998 and the matter stands posted to **13-06-2023** for your appearance. The above mentioned respondents are therefore hereby directed to appear before the Hon'ble XII Addl. District Judge Court, at Visakhapatnam either in person or through duly instructed Advocate on **13-06-2023 at 10:30 A.M** to answer all material questions failing which the matter will be heard and determined in your absence.

KVV LAW FIRM
(K.V. VISWANATH & Co.) Advocates, Visakhapatnam, Cell: 9866669616.

విశాఖపట్నం

ప్రజాశక్తి 3

శనివారం 27 మే 2023

సంక్షేమం అమలులో వాలంటీర్లే కీలకం

సేవా అవార్డుల ప్రదానంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి, 'ఉత్తర' సమన్వయకర్త రాజు

వాలంటీర్లను సత్కరిస్తున్న కెకె.రాజు, తదితరులు

ప్రజాశక్తి -పిఎం పాలెం: ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రజలకు నేరుగా అందించడంలో వాలంటీర్ల వ్యవస్థ ఎంతో కీలకంగా పనిచేస్తోందని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కొనియాడారు. శుక్రవారం ఆరవ వార్డు పిఎం.పాలెం అవంతి ఫంక్షన్ హాల్‌లో జివిఎంసి రెండో జోన్ ఆధ్వర్యంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. సేవా అవార్డులకు ఎంపికైన పలువురు వాలంటీర్లకు సేవా వజ్ర, సేవారత్న, సేవా మిత్ర అవార్డులను అందజేసి, అభినందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా వాలంటీర్ల వ్యవస్థ రూపొందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా, నిజాయితీగా లబ్ధిదారులకు అందజేస్తున్న వాలంటీర్ల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కె. కనక మహాలక్ష్మి, ఎపిడి గంగాధర్, 6, 7వార్డుల వైసిపి అధ్యక్షులు బొట్ట అప్పలరాజు, పోతిన శ్రీనివాస్, నేతలు పోతిన ఎల్లాజీ, పోతిన ప్రసాద్, గుంటుబోయిన సంజీవ్ కుమార్, సియాద్రి కనక రాజు, పోతిన సూరిబాబు, పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్ళా సూరిబాబు, వాండ్రాసి ర కుమార్, కుడితి రామారావు, జగుపిల్లి నరేష్, మొజ్జాడ రమణమూర్తి, కొండపల్లి వరలక్ష్మి, చేకూరి రజిని, కిరీటి వెంకట లోహిత్ పాల్గొన్నారు.

సీతమ్మధార : జివిఎంసి 45వార్డు వాసుదేవానగర్‌లో 42,45 వార్డులకు సంబంధించిన వాలంటీర్లకు సేవా అవార్డులను అందజేశారు. సేవావజ్ర, సేవా రత్న, సేవా మిత్రలుగా ఎంపికైన వాలంటీర్లను ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు అభినందించి, పురస్కారాలను ప్రదానం చేశారు..ఈ సందర్భంగా కెకె.రాజు కోవిడ్ విజృంభణ వంటి విపత్కర పరిస్థితుల్లోనూ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది స్ఫూర్తిదాయకమైన సేవలను అందించారని కొనియాడారు. వాలంటీర్ల సేవలతో ప్రభుత్వానికి మంచిపేరు వచ్చిందన్నారు. కార్యక్రమంలో జివిఎంసి డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ కంపా హనోక్, 42వవార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి, శ్రీనివాసరావు, వార్డు వైసిపి అధ్యక్షులు పైడి రమణ, షేక్ జుబేర్, డైరెక్టర్లు రాయుడు శ్రీనివాసరావు, ప్రసాద్, ఎపిడి శైలజ,సీనియర్ నాయకులు హరిపట్నాయక్, గాలి ప్రసాద్, నాని, సన్నీ, నేపాల్ శ్రీను, రాజు యాదవ్, గణపతి, సిఒలు, ఆర్‌పిలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ వయస్సు పెంచండి

ముత్తంశెట్టికి వినతిపత్రం ఇస్తున్న దేవాలయ ఉద్యోగులు

ప్రజాశక్తి-సింహాచలం: ప్రభుత్వ ఉద్యోగుల వలే దేవాలయ ఉద్యోగులకు కూడా ఉద్యోగ విరమణ వయస్సును అరవై ఏళ్ల నుంచి 62ఏళ్లకు పెంచాలని దేవాదాయశాఖ ఉద్యోగులు కోరారు. శుక్రవారం సింహాద్రి అప్పన్న దర్శనానికి వచ్చిన భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. తమ న్యాయమైన సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తీర్చాలని కోరారు. ఈ సందర్భంగా సింహద్రి అప్నన్న దర్శనానికి వచ్చిన ఎమ్మెల్యే ముత్తంశెట్టితోపాటు ఎపిపి మెంబర్ సెక్రటరీ బి శ్రీధర్ దంపతులు, ఇతర ప్రముఖులకు ఆలయ ఎఇఒ వై శ్రీనివాసరావు ఆలయ సంప్రదాయ ప్రకారం సాదరంగా స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం, బేడా మండపం ప్రదక్షిణ, స్వామి యంత్రాలయంలోనూ గోదాదేవి సన్నిధిలో గోత్రనామాలతో ప్రత్యేక పూజలు జరిపారు అనంతరం ఆస్థాన మండపంలో అర్చకులు ఆశీర్వదించిగా, అధికారులు స్వామిప్రసాదాన్ని అందించారు.

వైఎస్‌ఆర్ బీమా తక్షణ సాయం అందజేత

బీమా పరిహారం అందజేస్తున్న కార్పొరేటర్ నాగేశ్వరరావు

ప్రజాశక్తి -ములగాడ : జివిఎంసి 40వ వార్డు ఎకెసి కాలనీకి చెందిన పైల రాజులమ్మ గురువారం అనారోగ్యంతో మృతి చెందింది. వైఎస్‌ఆర్ బీమా సభ్యురాలైన ఆమె మృతితో మంజూరైన బీమా పరిహారం తక్షణసాయం రూ. పదివేలను బాధిత కుటుంబానికి శుక్రవారం సచివాలయం వెల్ఫేర్ సెక్రెటరీ రాజాబాబు ఆధ్వర్యంలో వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు అందజేసారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ వైఎస్‌ఆర్ బీమా పరిహారంలో మిగిలిన రూ.90 వేలను నామిని బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తారన్నారు. వైసిపి నేతలు పెంట్ల బాలకృష్ణ, సేనాపతి తాతబాబు గుండపు అశోక్, అన్నేపు సూర్యనారాయణ గరుగుబిల్లి బైరాగి, క్లస్టర్ వాలంటీర్ రమణమ్మ పాల్గొన్నారు.

ఆక్రమణలపై చర్యల్లో అలసత్వం

ప్రజాశక్తి- సీతమ్మధార : ప్రభుత్వ భూమి, అందులోనూ గ్రీన్‌బెల్ట్ స్థలాన్ని ఆక్రమించి ఫుడ్‌కోర్టు నిర్వహిస్తున్నారని గుర్తించినా తగు చర్యలు చేపట్టడంలో జివిఎంసి, ఇతర శాఖల అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలువ వినిపిస్తున్నాయి. సాదారణ ప్రజలు, నిరుపేదలు తలదాచుకునేందుకో, లేక జీవనోపాధికో తాత్కాలికంగా గూడు వేసుకుంటే ఆగమేఘాలు మీద వచ్చి వాటిని తొలగించే వరకు ఊపిరిసలపనివ్వని జివిఎంసి పట్టణ ప్రణాళిక అధికారులు, నగరంలోని జాతీయరహదారిలో నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్ జంక్షన్‌లో ఫుడ్‌కోర్టుపై చర్యల్లో ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారో అంతుపట్టడం లేదని ఆరోపణలున్నాయి. నేషనల్ హైవే 4వ పట్టణ పోలీస్ స్టేషన్ జంక్షన్ వద్దప్రభుత్వ భూమి, గ్రీన్ బెల్ట్ ఆక్రమించి కొన్నేళ్ళుగా ఫుడ్ కోర్టు నిర్వహిస్తున్నా, జివిఎంసి, రెవెన్యూ, పోలీసులు ఇతర శాఖల అధికారులు అటువైపు కన్నెత్తి చూసే పరిస్థితి లేకపోవడం పలు అనుమానాలకు దారితీస్తున్నాయి

గతంలో పూర్వ జివిఎంసి కమిషనర్ లక్ష్మీషా 26వ వార్డు పర్యటనకు వచ్చినప్పుడు టిడిపి కార్పొరేటర్ ముక్క శ్రావణి దీనిపై ఫిర్యాదు చేయగా, అప్పటి కమిషనర్ లక్ష్మిషా వెంటనే తొలగించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అయితే ఇంతవరకు జివిఎంసి అధికారులు కనీసం ఎటువంటి చర్యలు కూడా చేపట్టకపోవడంపై ఆంతర్యమేమిటో అంతుపట్టడం లేదు. ఇప్పటికైనా జివిఎంసి యంత్రాంగం కళ్లు తెరిచి, ప్రభుత్వ భూమి, గ్రీన్‌బెల్ట్ పరిరక్షణకు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

దీనిపై జోనల్ కమిషనర్ విజయలక్ష్మిని వివరణ కోరగా, పరిశీలించి తగిన చర్యలు చేపడతామన్నారు.

గ్రీన్‌బెల్ట్‌లో ఉన్న ఫుడ్‌కోర్టు

2న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్న ఉక్కు తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం

సమావేశంలో మాట్లాడుతున్న సంఘం నేతలు

ప్రజాశక్తి-ఉక్కునగరం: ఉక్కునగరంలో వచ్చేనెల 2న తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నట్టు స్టీల్‌ప్లాంట్ తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం నేతలు వెల్లడించారు..శుక్రవారం ఉక్కునగరంలో నిర్వహించిన సంఘం సమావేశానికి అధ్యక్షత వహించిన సంఘం అధ్యక్షులు ఎన్.కుమారస్వామి మాట్లాడుతూ ఏటా స్టీల్‌ప్లాంట్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది దశాబ్ధి ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

సంఘం ప్రధాన కార్యదర్శి జి.ఆనంద్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఈ ఏడాది దశాబ్ధి ఆవిర్భావ వేడుకలను అన్నీ సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. సమావేశం లో సంఘం ప్రతినిధులు బి.వెంకటేశ్వర్లు, ఎన్. నర్సింగరావు, తాండ్ర కనకరాజు, టి.ప్రభాకర్, సిహెచ్. రవికుమార్, బాలాజీ, పరమేష్ పాల్గొన్నారు.

ఒకేరోజు, ఒకే వ్యక్తికి.. గంటల వ్యవధిలో

కాలేయం, మూత్రపిండాల మార్పిడి

- విజయవంతంగా రెండు ఆపరేషన్లు చేసిన విశాఖ కిమ్స్ ఐకాన్ వైద్యులు
- వైద్యచరిత్రలోనే అరుదైన ఘటన

పునర్జన్మ పొందిన రోగితో కిమ్స్ ఐకాన్ వైద్యులు

ప్రజాశక్తి -గాజువాక : వైద్యచరిత్రలోనే అరుదైన ఘటన విశాఖ షీలానగర్‌లోని కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో ఆవిష్కృతమైంది. ఒకే వ్యక్తికి ఒకే రోజులో, కొన్ని గంటల వ్యవధిలో మూత్రపిండాలు, కాలేయం రెండు అవయవాల మార్పిడిని విజయవంతంగా నిర్వహించారు. మృత్యువు ముంగిట ఉన్న రోగికి ఎపి జీవన్‌దాన్ ద్వారా లభ్యమైన లివర్, కిడ్నీలను ట్రాన్స్‌ప్లాంటేషన్ చేసి, కొత్త జీవితాన్ని, మారుజన్మను అందించారు. ఆపరేషన్ తర్వాత రెండు వారాలపాటు రోగిని పూర్తిస్థాయి పర్యవేక్షణలోనే ఉంచి, అన్నీ సాదారణంగా ఉన్నాయని నిర్ధారించుకున్నాక డిశ్చార్జి చేశారు. దీనికి సంబంధించి కిమ్స్ ఐకాన్ ఆసుపత్రి మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ చలపతిరావు ఆచంట, నెఫ్రాలజిస్ట్ డాక్టర్ ఆర్‌కె.మహేష్ వెల్లడించిన వివరాలివి.

హెపటైటిస్ 'సి' కారణంగా కాలేయ కేన్సర్, లివర్ సిరోసిస్‌తో బాధపడుతూ, కాలేయం పూర్తిగా పాడైన రోగికి, మరోవైపు దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి (క్రానికల్ కిడ్నీ డిసీజ్-సికెడి) కూడా ఉండడంతో సాదారణ చికిత్సలు చేసినా ఏమాత్రం ఆరోగ్యం మెరుగుపడని పరిస్థితి ఉంది. కిడ్నీ, లివర్ రెండు అవయవాలను మార్చితే గానీ, రోగి బతికే పరిస్థితి లేనిస్థితిలో రెండు అవయవాలను ఒకేసారి సేకరించడం, వాటిని రోగికి విజయవంతంగా అమర్చడం పెద్ద సమస్య కావడంతో రోగి ప్రాణాలపై ఆశ వదులుకునే పరిస్థితి ఉంది. అవయవదానం చేసే దాతల కోసం అత్యవసరంగా ఎదురుచూడాల్సి వచ్చింది.

బ్రెయిన్‌డెడ్ వ్యక్తి అవయవాలతో జీవనదానం

ఇటీవల శ్రీకాకుళంలో బ్రెయిన్‌డెడ్ అయిన ఒక వ్యక్తి నుంచి ఒక మూత్రపిండం, కాలేయం రెండు అవయవాలు జీవన్‌దాన్ ద్వారా ఒకేసారి సరైన సమయంలో లభించడం,అతి తక్కువ సమయంలోనే ఆ రెండింటినీ ట్రాన్లప్లాంటేషన్‌ను విజయవంతంగా చేయడం ద్వారా మృత్యుముఖంలో ఉన్న రోగి ప్రాణాలను కాపాడగలిగామని కిమ్స్ ఐకాన్ వైద్యనిపుణులు వెల్లడించారు.కొద్దిగంటల వ్యవధిలో నిర్వహించిన రెండు శస్త్రచికిత్సలూ విజయవంతం కావడంతో రోగి వేగంగా కోలుకున్నారని, పది రోజుల తర్వాత పరీక్షించగా, కాలేయం, మూత్రపిండాలు రెండూ సాధారణ స్థాయిలో పనిచేస్తుండడంతో డిశ్చార్జి చేశామని వైద్యులు తెలిపారు.

విజయవంతంగా పలు అవయవ మార్పిడి ఆపరేషన్లు

అత్యాధునిక వైద్య పరికరాలతోపాటు నిబద్ధత, అంకితభావంతో పనిచేసే నిపుణులైన వైద్యబృందం అందుబాటులో ఉండడంతో కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో అనేక అరుదైన ఆపరేషన్లను విజయవంతంగా నిర్వహిస్తూ రోగులకు ప్రాణదానం చేస్తున్నామ కిమ్స్ ఐకాన్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. ఆస్పత్రిలో అనేక అవయవ మార్పిడి ఆపరేషన్లను నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటివరకు 16 కాలేయ మార్పిడులు, 120 మూత్రపిండాల మార్పిడి శస్త్రచికిత్సలు కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో జరిగాయని, ఇంకా. అనేకమంది రోగుల ప్రాణాలు కాపాడగలిగామన్నారు. రెండుసార్లు రెండేసి అవయవాలను రోగులకు మార్చడం, ఆ రెండు శస్త్రచికిత్సలూ విజయవంతం కావడంపై హర్షం వ్యక్తం చేశారు. అవయవదానంపై ఎపి జీవన్‌దాన్ కమిటీ చేస్తున్న విస్తృత ప్రచారం, ప్రజల్లో అవగాహన వల్ల అవయవ దానానికి పలువురు ముందుకు వస్తున్నారని, తద్వారా అవయవ మార్పిడి ఆపరేషన్లను విజయవంతంగా చేపట్టి, వేరే రోగుల ప్రాణాలను నిలుపుతున్నామన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ప్రజాశక్తి - ఆరిలోవ : విమ్స్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ లైన్ల క్లియరెన్స్, మరమ్మతులు, నిర్వహణలో భాగంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ఈ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని ఎపిఇపిడిసిఎల్ ఎఇ పి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరానగర్, రాజీవ్‌నగర్, ఆదర్శనగర్, రవీంద్రనగర్, బిఎన్‌ఆర్‌నగర్, తోటగరువు, హనుమంతువాక కొండవాలు ప్రాంతాల్లో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడనుందన్నారు. వినియోగదారులు గమనించి, సహకరించాలని కోరారు.

మత్స్యకారుల వలసల నివారణకు ఫిషింగ్ హార్బర్లు

రాష్ట్ర పశు సంవర్థక, మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు

డ్రై ఫిష్ యార్డును ప్రారంభిస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు

ప్రజాశక్తి- భీమునిపట్నం : మత్స్యకారులు, మత్స్య కార్మికుల వలసల నివారణకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు, జెట్టీలు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. శుక్రవారం జివిఎంసి నాలుగో వార్డు బీచ్ రోడ్డు, చేపల తిమ్మాపురం వద్ద రూ. కోటితో నిర్మించిన డ్రై ఫిష్‌యార్డును ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, మత్స్యకారులు, మత్యకార్మికులంతా ఉపాధి కోసం గుజరాత్, బంగ్లాదేశ్ తదితర ప్రాంతాలకు వలస వెళ్లి ఇబ్బందులు పడిన సందర్భాలను గమనించిన సిఎం జగన్, వారి వలసల నివారణకు చేపట్టిన చర్యల్లో భాగమే ఈ ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ లాండింగ్ సెంటర్లు, జెట్టీల నిర్మాణమన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా పూడిమడకలో రూ.360 కోట్లతో ఫిషింగ్ హార్బర్, భీమిలి లో రూ.26 కోట్లతో ఫిష్ ల్యాండింగ్ సెంటర్, రాజయ్యపేటలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో రూ.150 కోటతో ఆధునికీకరణ పనులు జరుగుతున్నాయన్నారు. వేటనిషేధ సమయంలో మత్స్యకారులకు ఆసరాగా ఉండేందుకు పక్క రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రాలోనే ఎక్కువగా రూ.పదివేల పరిహారం అందిస్తున్నామన్నారు. మోటరైజ్డ్, మెకనైజ్డ్ బోట్లకు డీజిల్ సబ్సిడీ పెంచే యోచనలో ప్రభుత్వం ఉందన్నారు. ఆసక్తి ఉన్న మత్స్యకార సొసైటీలకు త్వరలో సెమీ ఆటోమేటిక్ ఫిష్ డ్రైయింగ్ మిషన్లు అందజేస్తామన్నారు.

ఈ మిషన్ ద్వారా 2,3 డ్రైయింగ్ ప్లాట్‌ఫారాలలో ఎండబెట్టిన చేపలను, 24 గంటల వ్యవధిలోనే సిద్ధం చేయొచ్చన్నారు. వీటిని ఓజోనైజ్డు ప్యాకింగ్ చేస్తే ఎక్కువ మొత్తంలో విక్రయించే వీలుంటుందన్నారు. మత్స్యకారుల శారీరక శ్రమ కూడా తగ్గుతుందన్నారు. ఫిష్ ఆంధ్రా స్టాల్స్, అవుట్ లెట్స్ ఏర్పాటు ద్వారా మత్స్యకారులకు మెరుగైన ఉపాధి అవకాశాలకు కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులేస్తోందన్నారు. ఈ సందర్భంగా న్యాయపరమైన చిక్కులతో అపరిష్కృతంగా ఉన్న మత్స్యకారుల ఇళ్లస్థలాల సమస్యను పరిష్కరించాలని వార్డు కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు, స్థానిక మత్స్యకార నాయకులు మారుపిల్లి అమర్నాథ్, వాసుపల్లి నల్లబాబు తదితరులు మంత్రికి విన్నవించారు.

ముందుగా చేపల తిమ్మాపురం ది విశాఖపట్నం టౌన్ ఫిషర్ ఉమెన్ డ్రైఫిష్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు మారుపిల్లి పార్వతమ్మ, మైలపల్లి ఎర్నమ్మ తదితరులు మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.కార్యక్రమంలో జెసి విశ్వనాథన్, ఆర్‌డిఒ ఎస్ భాస్కరరెడ్డి, విశాఖ, అనకాపల్లి జిల్లాల మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్లు జి విజయ, పి లక్ష్మణరావు, అసిస్టెంట్ డైరెక్టర్ పి కిరణ్‌కుమార్, ఎఫ్‌డిఒ డి లావణ్య, ఎపి మత్స్య శాఖ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కోలా గురువులు, ఫిషింగ్ హార్బర్ యూనియన్ అధ్యక్షులు వాసుపల్లి జానకీరామ్ పాల్గొన్నారు

అభివృద్ధి పనుల పరిశీలన

డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ హేమలత

ప్రజాశక్తి -మధురవాడ: జివిఎంసి ఐదోవార్డులో జరుగుతున్న పలు అభివృద్ధి, నిర్మాణ పనులను వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత శుక్రవారం పరిశీలించారు. బొట్టవానిపాలెంలో రూ.16లక్షల వ్యయంతో చేపడుతున్న సిసి డ్రెయిన్స్, రాజీవ్ గృహకల్ప కాలనీలో రూ.17లక్షలతో బిటి రోడ్డు పనులను, నేషనల్ హైవే నుంచి కార్పెంటర్ కాలనీ వరకు రూ. 20లక్షలతో బిటి రోడ్డు నిర్మాణం, నగరంపాలెంలో కాలువలు, కల్వర్టు నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనుల నాణ్యతపై అక్కడి అధికారులు, కాంట్రాక్టర్లకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హేమలత మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో వార్డులో పర్యటించినప్పుడు తన దృష్టికి వచ్చిన ప్రధాన సమస్యలు తాగునీరు, రోడ్లు, కాలువలు, కల్వర్టుల నిర్మాణం తదితర సమస్యలపై పలుమార్లు కౌన్సిల్‌లో ప్రస్తావించామన్నారు. ఈ మేరకు మంజూరైన నిధులతో ప్రాధాన్యతాక్రమంలో పనులు చేపడుతున్నామన్నారు. ఇంకా చాలాచోట్ల అభివృద్ధి పనులు చేపట్టాల్సిన ఉందని, వీటిని కూడా తొందరలో పూర్తి చేసేందుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు.

కో-ఆపరేటివ్ బ్యాంక్ సేవలపై అవగాహన

బ్యాంక్ సేవలపై ప్రచారం చేస్తున్న మేనేజర్ అపర్ణ

ప్రజాశక్తి -తగరపువలస : ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ అందిస్తున్న సేవలపై భీమిలి బ్యాంక్ మేనేజర్ అపర్ణ, సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. శుక్రవారం స్థానికంగా ప్రైవేట్ మార్కెట్, గొల్లవీధి, సంగివలస, భీమిలి మండలం మూలకుద్దు, తదితర పలు ప్రాంతాల్లో పర్యటించి విస్తృత ప్రచారం నిర్వహించారు. బ్యాంక్ అందిస్తున్న సేవలను వివరించారు. తక్కువ వడ్డీకి రుణాలు, సంక్షేమం కోసం చేపట్టే పథకాలను వివరించారు. పేద, మధ్య తరగతి ప్రజల అభ్యున్నతికి 108 ఏళ్లుగా బ్యాంక్ సేవలను అందిస్తోందన్నారు. సిబ్బంది శ్రీనివాస్, యశ్వంత్, కిరణ్ పాల్గొన్నారు

క్రీడా శిక్షణను సద్వినియోగం చేసుకోండి

పౌష్టికాహారాన్ని ఇస్తున్న కార్పొరేటర్ రోహిణి

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి రామన్ సూచించారు. శుక్రవారం తోటగరువు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న క్రీడా శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలతో పిల్లల్లో మానసికోల్లాసంతోపాటు శారీరక దారుఢ్యం పోటీతత్వం పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు జివిఎంసి సమకూర్చిన ఒఆర్ఎస్ ప్యాకెట్లు, బిస్కెట్లు, గుడ్లు, అరటి పండ్లు పంపిణీ చేసారు. కార్యక్రమంలో జెడ్‌సి కనకమహాలక్ష్మీ, వైసిసి వార్డు బిసి సెల్ నాయకులు బోని శ్రీను పాల్గొన్నారు.

నేత్రదానం, సంరక్షణపై అవగాహన

నేత్ర సంరక్షణపై అవగాహన కల్పిస్తున్న మురళీమోహన్

ప్రజాశక్తి- విశాఖపట్నం : మరణానంతరం ఈ లోకాన్ని మళ్లీ చూడగలగడం, మరొకరికి కంటిచూపునివ్వడం నేత్రదానంతోనే సాధ్యమని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ విశాఖ శాఖ కోశాధికారి డాక్టర్ ఎంవివి.మురళీమోహన్ అన్నారు. శుక్రవారం పెద జాలరిపేటలో నేత్ర దానం, నేత్ర సంరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కంటిచూపు కాపాడుకోవడానికి ఆకు కూరలు, గుడ్లు, పాలు, క్యారెట్, బొప్పాయి వంటి ఆహారపదార్థాలను క్రమం తప్పకుండా తీసుకోవడం మంచిదన్నారు.

అలాగే కంటిచూపును ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలన్నారు. ఒక కన్ను తెరిచి, మరో కన్ను మూసి ఉంచి దృష్టిని పరీక్షించుకోవాలని సూచించారు. తద్వారాతెలిపారు. ఏ కంటి చూపులో సమస్య ఉందో గుర్తించి, దానికి అనుగుణంగా నేత్ర వైద్యుల వద్దకు వెళ్లి చికిత్స తీసుకోవచ్చన్నారు. నిద్ర నుంచి లేచిన వెంటనే సాధారణ నీటితో ముఖం కడుక్కోవాలని సూచించారు. 45ఏళ్లు పైబడిన వారు, కుటుంబంలో ఎవరికైనా గ్లకోమాచరిత్ర ఉన్నవారు ఆరునెలలకోసారి విధిగా కంటిపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మరణించిన తర్వాత కనీసం నలుగురికి చూపు ఇవ్వగల నేత్రదానం ప్రాముఖ్యతను వివరించారు. ఆవో గావ్‌చాలో భాగంగా ప్రజలకు ఆరోగ్య సమస్యలపై నిర్వహించిన అవగాహనలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ బృందం పాల్గొంది.

కరాటే కిడ్ అనీషాకు ఘన సత్కారం

కరాటే కిడ్ అనీషాను సత్కరిస్తున్న అతిథులు

ప్రజాశక్తి పిఎం పాలెం : కరాటేలో ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన పితాని అనీషాకు ఘన సత్కారం లభించింది. పీఎం పాలెం క్రికెట్ స్టేడియం సమీపంలోని వైభవ్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం సాయంత్రం పిఎం పాలెం డ్రాగన్ ఫిట్‌నెస్ సెంటర్ కోచ్ పెదిరెడ్ల కనకారావు ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రాగన్ ఫిట్‌నెస్ సెంటర్ కోచ్ పెదిరెడ్ల కనకారావు మాట్లాడుతూ, ఫిబ్రవరి నెలలో శిక్షణలో పితాని అనీషా నిమిషానికి 370 కరాటే పంచ్‌లను స్ట్రైక్స్ చేసి, ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్స్ స్థానం సాధించి మెడల్స్ ప్రశంసా పత్రాలు దక్కించుకుందన్నారు. జనసేన భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సందీప్ పంచకర్ల మాట్లాడుతూ ఏసియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సాధించిన చిన్నారి అనీషా, భవిష్యత్తులో మరిన్ని అవార్డులను కైవసం చేసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కోచ్ కనకారావును అభినందించారు. అనీషాను అభినందిస్తూ జగదభిరామ కన్స్ట్రక్షన్స్ అధినేత, మధురవాడ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ నక్కా శ్రీధర్ రూ.పది వేల ఆర్థిక ప్రోత్సాహకం చెక్కును అందించారు. అనూషతో పాటు చిన్నారి తల్లిదండ్రులు పితాని మోహన్ శ్రీనివాసరావు, శాంతి మీనాదేవి, కోచ్ పెదిరెడ్ల కనకారావును సన్మానించారు. బివి కష్ణయ్య, ఈఎన్ఎస్ చంద్రరావు, నక్కా శ్రీధర్, శాఖరి శ్రీను, పోతినఅనురాధ, సంతోష్‌నాయుడు, వివిఎన్‌ఆర్ రమేష్, వాండ్రాసి శ్రీను, టి వి సుబ్బారావు పాల్గొన్నారు.

అప్పన్న ఆలయ దర్శన వేళల్లో మార్పులు

ప్రజాశక్తి- సింహాచలం: సింహాద్రి అప్పన్న ఆలయంలో ఈనెల 29 నుంచి వచ్చే నెల రెండో తేదీ వరకు నిర్వహించనున్న నమ్మాల్వార్ తిరు నక్షత్రం ఉత్సవాల సందర్భంగా స్వామి దర్శనాన్ని ఆయా రోజుల్లో రాత్రి 7 గంటల వరకు మాత్రమే భక్తులకు కల్పిస్తామని దేవస్థానం అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ మూడో తేదీప నరసింహ జయంతి సందర్భంగా సాయంత్రం నాలుగు గంటల వరకు మాత్రమే స్వామివారి దర్శనాలు భక్తులకు కల్పిస్తామన్నారు. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని కోరారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న కెకె.రాజు, కటుమూరి సతీష్

ప్రజాశక్తి- సీతమ్మధార : .జివిఎంసి 46వ వార్డులోని సంజీవయ్య కాలనీ, సంతోష్ నగర్ ప్రాంతాల్లో రూ.1.10కోట్లతో సిసి రోడ్లు, డ్రైనేజీలు, మెట్లు నిర్మాణంచ ఇంకా సామాజిక భవనం మరమ్మత్తులకు సంబంధించిన పనులకు విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు శంకుస్థాపన చేశారు. డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, 46వవార్డు నాయకులు బి.గోవింద్, కె.చిన్నా కె.శ్రీను, రెడ్డి, దుర్గా భవానీ, డానియల్, అప్పలరెడ్డి, రమణారెడ్డి, ఈశ్వరరావు, ఎఇ అర్చన, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

సంజీవయ్య కాలనీలో గడపగడపకూ...

46వ వార్డు సంజీవయ్య కాలనీ, సంజీవయ్య కాలనీ-1 ప్రాంతాల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, నెడ్‌క్యాప్ రాష్ట్ర చైర్మన్ కె.కె రాజు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్‌తో కలిసి గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వ సంక్షేమపథకాలను వివరించారు. సమస్యలను తెలుసుకున్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, డైరెక్టర్లు రాయుడు శ్రీను, నూకరాజు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

10న గీతం స్నాతకోత్సవం

29లోగా స్నాతకోత్తర పట్టాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి- మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 14వ స్నాతకోత్సవాన్ని వచ్చేనెల 10 నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ తెలిపారు. గీతం స్నాతకోత్సవాన్నికి భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం (డిఎస్‌టి) కార్యదర్శి డాక్టర్ ఎస్.చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై పట్టభద్రులను ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. గీతం విశాఖ ప్రాంగణం నుంచి 2023-23 విద్యా సంవత్సరంలో ఇంజనీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, లా, నర్సింగ్, మేనేజ్‌మెంట్, సైన్స్, సామాజిక శాస్త్రం వంటి కోర్సులను పూర్తిచేసి, పట్టభద్రులు, పరిశోధక విద్యార్థులు స్నాతకోత్తర పట్టాలను అందజేస్తారన్నారు. స్నాతకోత్తర పట్టాల కోసం ఈనెల 29వ తేదీలోగా గీతం వెబ్‌సైట్ www.gitam.edu ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మొక్కల పెంపకంలో పారిశ్రామిక సంస్థల భాగస్వామ్యం

కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి పిలుపు

ప్రజాశక్తి-అనకాపల్లి

పర్యావరణ దినోత్సవం జూన్ 6వ తేదీ నుండి జరిగే మొక్కల పెంపకంలో జిల్లాలోని పారిశ్రామిక సంస్థలు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ రవి పఠాన్ శెట్టి పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా పారిశ్రామిక, ఎగుమతుల ప్రోత్సాహ కమిటీ (డిఐఈపిసి) సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పరిశ్రమలు కీలకమన్నారు. మొక్కల పెంపకం ద్వారా పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని చెప్పారు. పరిశ్రమల స్థాయిని బట్టి 500 నుండి 2000 వరకు మొక్కలు నాటాలని కోరారు. ఎన్‌టిపిసి, బార్క్ సంస్థలు చెరో పదివేల మొక్కలను నాటాలన్నారు. పారిశ్రామిక ప్రాంతంలో సమస్యలను తమ దృష్టికి తెచ్చినట్లయితే వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలును గూర్చి యాక్షన్ టేకెన్ రిపోర్టును జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ జి. శ్రీధర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. దీనిపై జిల్లా కలెక్టర్ సూచనలు ఇచ్చారు. తరువాత పారిశ్రామిక ప్రాంతం అభివృద్ధిని గూర్చి చర్చించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బి స్మరణ్ రాజ్, జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ, ఎమ్మెస్‌ఎంఈ మెంబర్ నదియా, ఏపీఐఐసీ జడ్డం త్రినాథ్, డిఆర్‌డిఏ పిడి లక్ష్మీపతి, ఆర్డీవో వీర్రాజు, డిపిఓ శిరీష రాణి, ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టర్, కాలుష్య నియంత్రణ అధికారి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి

ఎపిఇపిడిసిఎల్ సిఎమ్‌డికి వినతిపత్రం ఇస్తున్న సర్పంచ్ దాడి

లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి- కె.కోటపాడు

కె.కోటపాడు మండలం చౌడువాడ గ్రామంలో లోవోల్టేజ్ సమస్య వల్ల రైతులు, గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, ఆ సమస్యను పరిష్కరించాలని ఆ గ్రామ సర్పంచి దాడి ఎరుకు నాయుడు శుక్రవారం ఎపిఇపిడిసిఎల్ సిఎమ్‌డి పృథ్వీరాజ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. తమ పంచాయతీ పరిధిలో సుమారుగా 600 వ్యవసాయ మోటార్లు, 2100 వరకు ఇంటి కనెక్షన్లు ఉన్నాయని తెలిపారు. త్రీ ఫేస్ విద్యుత్తు ఉన్నప్పుడు గ్రామంలో సింగల్ ఫేస్ మోటార్లు తిరగలేదని, దీనివల్ల గృహ అవసరాలకు అవసరమయ్యే నీరు లభించలేదని పేర్కొన్నారు. గ్రామంలో పంపు సెట్లకు సింగల్ ఫేస్ మోటాలు కూడా ఉన్నాయని, వీటికి సరిపడా విద్యుత్ లేకపోవడంతో అవి తిరగలేదని వివరించారు. వోల్టేజ్ సమస్యపై స్థానిక ఎలక్ట్రికల్ అధికారులకు అనేకమార్లు విన్నవించామని, గ్రామంలో సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, అందుకు స్థలం సమకూర్చాలని వారు చెప్పారని వివరించారు. సబ్ స్టేషన్ తమ గ్రామంలో ఏర్పాటు చేయడానికి ముందుకొస్తే అవసరమయ్యే స్థలాన్ని సమకూర్చుతామని సిఎమ్‌డికి తెలియజేశారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి గవరపాలెం శ్రీగౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఇచ్చే ఉపకార వేతనాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ సంఘం సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022-2023 విద్యా సంవత్సరానికి సంబంధించి ఐఐటి, మెడిసిన్, నీట్ కాలేజీలు ప్రవేశాలు పొందిన గవర జాతీయ పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తులను గౌరీ సేవా సంఘం కార్యాలయంలో స్వీకరించి వారం రోజుల్లోగా పూరించిన దరఖాస్తులను తమ కార్యాలయానికి అందించాలని కోరారు. ఇతర వివరాలకు 9291445974 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ధర్నా

ప్రజాశక్తి-అనకాపల్లి

ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎపిఎస్ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అనకాపల్లి డిపో వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం డిపో కార్యదర్శి పివిఎన్‌వి.పరమేశ్వరరావు మాట్లాడుతూ గతంలో ఇచ్చిన సర్క్యులర్‌ను యాజమాన్యం పక్కన పెడుతుందన్నారు. చిన్న తప్పులకు డిపో స్పేర్ రద్దు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి కొత్తగా బస్సులు కొనకపోగా అద్దె బస్సుల సంఖ్య పెంచుతుందని పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యుత్ బస్సులు తీసుకొస్తుందని, వీటి వల్ల ఆర్టీసీ తీవ్రంగా నష్ట పోతుందని తెలిపారు. డీజిల్‌పై వేసిన సెస్సు, టోల్‌గేట్ ఛార్జీలు వలన ఆర్టీసీపై భారాలు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మికులకు 12వ పిఆర్‌సి వేయాలని, రిటైర్ అయిన ఉద్యోగులకు సెటిల్మెంట్ వెంటనే చేయాలని, పాత పెన్షన్ విధానం కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి డిపో అధ్యక్షులు అప్పారావు, త్రిమూర్తులు, రమణ, సిఐటియు జిల్లా అధ్యక్షులు రుత్తల శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు

చంద్రబాబును కలిసిన పైలా ప్రసాదరావు

టిడిపి సంక్షేమ నిధికి పైలా రూ.కోటి విరాళం

ప్రజాశక్తి- కె.కోటపాడు

మహానాడు సందర్భంగా తెలుగుదేశం పార్టీ సంక్షేమ నిధికి ఆ పార్టీ మాడుగుల నియోజకవర్గం నాయకులు పైలా ప్రసాదరావు తన వంతు చేయూతగా కోటి రూపాయలను విరాళంగా అందించారు. ఈ మేరకు గురువారం టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడును అమరావతిలో కలుసుకుని ఈ విరాళాన్ని అందజేశారు. పైలా అందిస్తున్న సేవలను, పార్టీ సంక్షేమ నిధికి కోటి రూపాయలు ఇవ్వడం స్ఫూర్తిదాయకమని పైలాను చంద్రబాబు అభినందించారు. నిత్యం రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న చంద్రబాబు, యువగళం పాదయాత్రతో రాష్ట్ర ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నారా లోకేష్ అడుగుజాడల్లో పయనిస్తూ, రానున్న ఎన్నికల్లో టిడిపి విజయం సాధించడానికి కృషి చేస్తానని పైలా తెలిపారు.

ఇండోర్ గేమ్స్‌లో డైట్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-అనకాపల్లి

ఈ నెల 11 నుండి 25 వరకు జరిగిన చెస్, క్యారమ్స్, టేబుల్ టెన్నిస్ తదితర ఇండోర్ గేమ్స్‌లో స్థానిక డైట్ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను చూపారు. బాలుర విభాగంలో- టేబుల్ టెన్నిస్‌లో విన్నర్స్‌గా సిఎస్‌ఎం, రన్నర్స్‌గా సిఎస్‌డి, చెస్‌లో విన్నర్స్‌గా సిఎస్‌డి, రన్నర్స్ సిఎస్‌ఎం క్యారమ్స్‌లో విన్నర్స్‌గా ఈఈఈ, రన్నర్స్ సిఎస్‌ఈ బ్రాంచ్‌ల విద్యార్థులు గెలుపొందారు. బాలిక విభాగంలో టేబుల్ టెన్నిస్‌లో విన్నర్స్‌గా సిఎస్‌ఎం, రన్నర్స్‌గా సిఎస్‌ఈ, చెస్‌లో విన్నర్స్‌గా ఈసీఈ, రన్నర్స్‌గా ఈఈఈ, క్యారమ్స్‌లో విన్నర్స్‌గా సిఎస్‌ఎం, రన్నర్స్‌గా సిఎస్‌ఈ బ్రాంచ్‌ల విద్యార్థులు విజయం సాధించారు. వీరికి బహుమతులను ప్రిన్సిపాల్ డాక్టర్ చల్లా నరసింహం, చైర్మన్ దాడి రత్నాకర్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠ రావు, డాక్టర్ కె ఈశ్వరరావు, కృష్ణ నాగ్, ఫిజికల్ డైరెక్టర్ బి శ్రీనివాసరావు, హెచ్‌ఒడి కె ప్రభాకర్ పాల్గొన్నారు.

క్యారమ్స్ ఆడుతున్న విద్యార్థినులు

బిచ్చగాడు-2 యూనిట్ సందడి

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి రామచంద్ర థియేటర్‌లో బిచ్చగాడు-2 సినిమా విజయవంతంగా హౌస్ ఫుల్ కలెక్షన్‌తో నడుస్తున్న సందర్భంగా చిత్ర కథానాయకుడు విజయ్ ఆంటోనీ, సినిమా ఉత్తరాంధ్ర పంపిణీ దారులు పూర్వి పిక్చర్స్ శ్రీనివాస్ ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలియజేయడానికి రామచంద్ర థియేటర్‌కి శుక్రవారం విచ్చేశారు. ఈ సందర్భంగా కథానాయకుడు విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ ఈ చిత్ర షూటింగ్లో జరిగిన పెద్ద యాక్సిడెంటును సినిమా సాధించిన విజయంతో మరచిపోయినట్లు చెప్పారు. తెలుగు రాష్ట్రాలలోని అన్ని కేంద్రాల్లో ఆమోఘ విజయం సాధించిందని, ఇప్పటికే రూ.15కోట్లు రెవెన్యూ సాధించిందని పేర్కొన్నారు. బిచ్చగాడు-3 త్వరలో ప్రారంభించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో థియేటర్ అధినేత మళ్ల వెంకట్రావు, ఆంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకుడు పి.చందు, థియేటర్ మేనేజర్ సాంబశివరావు, ఫాని, జోగి, ప్రభాష్, పాన్స్ జివిఎల్‌యన్.రాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చిత్ర కథానాయకుడు విజయ్ ఆంటోనీ

చరిత్రలో కీర్తించబడే నాయకుడు ఎన్‌టిఆర్

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కెఎస్‌ఎన్‌ఎస్.రాజు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు యుగపురుషుడని, దేశ చరిత్రలోనే కీర్తించబడే నాయకుడని చోడవరం మాజీ శాసనసభ్యులు కెఎస్‌ఎన్‌ఎస్ రాజు అన్నారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలలో భాగంగా మండలంలోని ఆర్ భీమవరంలో తెలుగుదేశం నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి శత జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నియోజకవర్గ ఇన్చార్జి బత్తుల తాతయ్య బాబు మాట్లాడుతూ పేద వర్గాల అభ్యున్నతికి ఎన్టీఆర్ చేపట్టిన పథకాలు చిరస్థాయిగా నిలిచిపోయాయి అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గోకవాడ కోటేశ్వరరావు, కోరుకొండ రవికుమార్, మాజీ సర్పంచ్ మలిరెడ్డి బుజ్జి, కోట సత్యనారాయణ, బియ్యపు అప్పారావు దేవర తాతాజీ, ఎలంకయల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

వెదురుపర్తిలో గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-కశింకోట

మండలంలోని వెదురుపర్తి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రెండో రోజు రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్ శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్య, విద్యా, మౌళిక సదుపాయాల కల్పనకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కలగా లక్ష్మీ, జెడ్‌పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు, వైసిపి నాయకులు మళ్ళ బుల్లిబాబు సర్పంచ్‌లు కలగా గున్నయ్య నాయుడు, శనివాడ అరుణ, వైస్ ఎంపిపి పెంటకోట జ్యోతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

మహిళలకు కరపత్రాలు ఇస్తున్న మంత్రి అమర్‌నాథ్

అధికారులు రాని మండల సమావేశం దేనికి?

- బిల్లులు చెల్లించకపోతే పనులెలా చేస్తాం? -వాడీవేడిగా మండల పరిషత్ సమావేశం

మాట్లాడుతున్న ఎంపిపి కోన సంధ్య

ప్రజాశక్తి-అచ్యుతాపురం

అధికారులు రాకుంటే మండల పరిషత్ సమావేశం నిర్వహించడం దేనికని పలువురు సభ్యులు ప్రశ్నించారు. గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించకపోతే పనులు ఎలా చేయగలమని సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు నిలదీశారు. అచ్యుతాపురం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపిపి కోన సంధ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపిటిసీలు, సర్పంచులు అధికారులను ప్రశ్నలతో నిలదీశారు. సమావేశాలకు సంబంధిత అధికారులను రప్పించడంలో మండలాధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. అభివృద్ధి పనులకు నెలల తరబడిన బిల్లులు చెల్లించకపోవడంతో తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేకపోతున్నామని, వెంటనే చెల్లించాలని దుప్పితూరు సర్పంచ్ దేశంశెట్టి శంకర్రావు కోరారు. ప్రభుత్వానికి సరఫరా చేసిన ధాన్యానికి నేటి వరకు డబ్బులు చెల్లించలేదని మల్లవరం సర్పంచ్ పిన్నమ్మరాజు వాసు నిలదీశారు. పూడిమడక గ్రామంలో 2.30 ఎకరాల శ్మశాన వాటిక భూమి ఆక్రమణకు గురైనదని, దానికి సర్వే చేసి తిరిగి అప్పగించాలని ఆ గ్రామ సర్పంచ్ చేపల సుహాసిని కోరారు. పేదలు ఇళ్ల నిర్మాణానికి గ్రావెల్ సమస్య తీవ్రంగా ఉందని జంగులూరు సర్పంచ్ కె సత్యారావు చెప్పారు. మదుతూరు బిసి ఎస్సి కాలనీలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని ఎంపిటిసి సభ్యుడు శనివాడ జువ్వాల నాయుడు ఫిర్యాదు చేశారు. ఎస్ఇజెడ్ పునరావాస కాలనీలో సమస్యలు పరిష్కరించాలని ఎంపిటిసి సభ్యుడు ఎన్ నర్సింగరావు కోరారు. ఈ సమావేశంలో జెడ్పిటిసి లాలం రాంబాబు, నర్సాల కుమార్, ఎంపిడిఒ విజయలక్ష్మి, డిప్యూటీ తహశీల్దారు కుమారస్వామి, మండల వ్యవసాయ అధికారి శంకర్ గోవిందా, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

గాలి నుంచి విద్యుత్ ఉత్పత్తి పరికరం రూపకల్పన

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి దాడి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల విద్యార్థులు ప్రకృతి నుంచి వీచే గాలి ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసే పరికరాన్ని రూపొందించారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యుత్ వినియోగం పెరగడం వల్ల కరెంట్ బిల్ ఎక్కువ వస్తున్న నేపథ్యంలో ఈ సమస్యకు పరిష్కారం చూపారని ప్రాజెక్టు ఇంజనీర్ బి శేషగిరిరావు తెలిపారు. 3వ సంవత్సరాల డిప్లొమా చదువుతున్న ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విద్యార్థులు జి.సాయి ప్రియ, కె.చందు, ఎం.హేమంత్, కె.అనూష ప్రకృతి నుండి వీచే గాలి ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చని నిరూపించారు. ఈ పరికరం తయారు చెయ్యడానికి కేవలం రూ.600 ఖర్చు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, ప్రిన్సిపల్ డాక్టర్ చెల్లా నరసింహం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠరావు, హెచ్ఓడి డాక్టర్ గోపాలమ్మ అభినందించారు.

మందకృష్ణపై పెద్దిరెడ్డి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

ప్రజాశక్తి-చోడవరం : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్) వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగపై పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కు తీసుకొని మాదిగ జాతికి క్షమాపణలు చెప్పాలని మహాజన సోషలిస్టు పార్టీ అనకాపల్లి జిల్లా కన్వనర్ ఏలుసూరి గాటీలు మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో ఎస్‌సి, ఎస్‌టిలపై జరుగుతున్న అకృత్యాలను విజయవాడలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంద కృష్ణ మాదిగ ప్రశ్నిస్తే, సమాధానం చెప్పలేక మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విమర్శించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ప్రాంతాలకు అతీతంగా ఉద్యమం చేస్తున్న మంద కృష్ణ మాదిగను తెలంగాణ వాడు అనడం ఏంటని ప్రశ్నించారు. పెద్దిరెడ్డి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని లేకుంటే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మాదిగల సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు గోటివాడ స్మార్ట్ కుమార్, నాయకులు కొల్లి చిన్న అప్పారావు, కట్టుమూరి మంగరాజు, యలకా మల్లి బాబు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట మండలం అయితంపూడిలో తారు రోడ్డు నిర్మాణ పనులను వైసిపి మండల అధ్యక్షులు కొల్లిమల అచ్చం నాయుడు, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ శుక్రవారం పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుంకర గాంధీ, ఎంపిటిసిలు పోరం అధ్యక్షులు దేవర అప్పారావు స్థానిక నాయకులు ముచ్చకర్ల వెంకట్రావు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-అనకాపల్లి : ఈ నెల 29 నుంచి 31 తేదీ వరకు ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో జరిగే ఉత్తరాంధ్ర జిల్లాల విద్యా, వైజ్ఞానిక, సైద్ధాంతిక రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఫణీంద్ర కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక కోడిగంటి గోవిందరావు భవనంలో శుక్రవారం శిక్షణ తరగతుల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ దిశగా తీసుకెళ్తున్నాయని తెలిపారు. నూతన విద్యా విధానం పేరుతో విద్యా వ్యవస్థని పూర్తిగా నిర్వీర్యం చేసే పరిస్థితి దాపురించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు నితిన్, సాయి, లోకేష్, పవన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యనందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మండలంలో వాడ్రాపల్లి సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు అన్నారు. వాడ్రాపల్లి సచివాలయంలో శుక్రవారం పేరెంట్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సర్పంచ్ నూకరాజు

వాలంటీర్లకు సేవా పురస్కారాల ప్రదానం

సేవా పురస్కారాలు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

ప్రజాశక్తి- సబ్బవరం

స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం ఇద్దరు వాలంటీర్లకు సేవా వజ్ర, ఐదుగురికి సేవారత్న, 332 మంది వాలంటీర్లకు సేవా మిత్ర పురస్కారాలను ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ చేతుల మీదుగా శుక్రవారం ప్రదానం చేశారు. అమతపురం గ్రామానికి చెందిన బైలపూడి పూర్ణిమ, అసకపల్లి గ్రామానికి చెందిన టేకేటి శ్రీనివాసరావుకు సేవా వజ్ర పురస్కారం కింద ఒక్కొక్కరికి రూ.30 వేలు నగదు ప్రశంస పత్రం అందించి సత్కరించారు. సేవ రత్నకు ఎంపికైన ఐదుగురికి ఒక్కొక్కరికి రూ.20 వేలు, సేవ మిత్రులకు ఒక్కొక్కరికి రూ.10వేలు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాలంటరీ వ్యవస్థ ద్వారా అందరికీ సంక్షేమ పథకాలు చేరుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు, ఎంపిపి బోకం సూర్యకుమారి రామనాయుడు, వైస్ ఎంపిపిలు శరగడం గ్యానీ లక్ష్మీ రాణి రాము, చొక్కాకుల గోవింద, వైసిపి నాయకులు కొటాన రాము, సబ్బవరపు ముత్యాల నాయుడు, గొర్లి ఉమామహేశ్వరరావు, సబ్బవరపు నారాయణమూర్తి, ఎంపిడిఓ రమేష్ నాయుడు, తహశీల్దార్ బి. సత్యనారాయణ పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

కశింకోట : కశింకోట సచివాలయం వద్ద మంత్రి గుడివాడ అమరనాథ్ వాలంటీర్ల సన్మానం చేశారు. సేవ రత్న, సేవా వజ్ర పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంత్రి జయరజనీ, ఎమ్‌పిపి కలగా లక్ష్మి, వైస్ ఎంపిపి పెంటకోట జ్యోతి, పంచాయతీ కార్యదర్శి యస్ రమేష్, వాలంటీర్లు పాల్గొన్నారు

సంఘటనా స్థలంలో ఎద్దు మృతదేహం

విద్యుదాఘాతానికి ఎద్దు మృతి

ప్రజాశక్తి-వడ్డాది

బుచ్చయ్య పేట మండలం పద్దాదిలో భావిశెట్టి వారి పాకల వద్ద శుక్రవారం ఉదయం విద్యుత్ షాక్‌కు గురై ఎద్దు మృతి చెందింది. గన్‌రెడ్డి ఈశ్వరరావు ఎడ్ల బండిపై జగనన్న కాలనీ లబ్ధిదారులకు ఇసుక తరలిస్తుండగా భావిశెట్టి వారి పాకల వద్ద విద్యుత్ వైర్ తగిలి ఎద్దు అక్కడికక్కడే మతి చెందింది. ఎద్దు విలువ సుమారు రూ.50,000 ఉంటుందని బాధితుడు తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు విద్యుత్ సిబ్బంది, పశు వైద్య సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు.

అగ్ని ప్రమాద బాధితునికి నిత్యావసరాల పంపిణీ

ప్రజాశక్తి- కశింకోట

మండలంలోని నర్సింగబిల్లి గ్రామంలో ఇటీవల గ్యాస్ సిలిండర్ పేలి నష్టపోయిన బాధితుడు శ్రీనివాసరావు కుటుంబానికి జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణమూర్తి తన ఉగ్గిన గంగునాయుడు సేవా సంఘం తరపున ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, దుప్పట్లను శుక్రవారం పంపిణీ చేశారు. టిడిపి మండల అధ్యక్షులు కాయల మురళి, ఉగ్గిన గంగునాయుడు సేవాసంఘం అధ్యక్షులు కలగా సోమేశ్వరరావు వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మజ్జి నానిబాబు, మజ్జి నిరంజన్ కుమార్, ఆర్ఎమ్‌పి వైద్యులు రమేష్, నైనంశెట్టి రమణారావు, కర్రి దుర్గు నాయుడు, షేక్ దర్గా, జెర్రిపోతుల నూకినాయడు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ పశుబీమాను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి వడ్డాది

వైయస్సార్ పశుబీమా పథకాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని వడ్డాది పశువైద్య అధికారి శివకుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులతోగాని, ప్రమాదవశాత్తుగాని పశువులు, మూగజీవాలు మృతి చెందితే రైతులకు ఆర్థిక ప్రయోజనం చేకూరాల ప్రభుత్వం బీమా పథకాన్ని రూపొందించిందని తెలిపారు. రైస్ కార్డు ఉన్న రైతులకు 20శాతం, రైస్ కార్డు లేని రైతులు 50శాతం ప్రీమియం చెల్లించాలని, పశువులకు మూడేళ్లపాటు, జీవాలకు, పందులకు ఒకటి రెండు లేదా మూడు సంవత్సరాల పాటు బీమా వర్తిస్తుందని చెప్పారు. ఏదైనా సాంకేతిక కారణం వల్ల పరిహారం జమ కాకపోతే ఆ విషయాన్ని ఆన్‌లైన్లో చెక్ చేసుకోవచ్చని తెలిపారు. ఒక కుటుంబానికి గరిష్టంగా ఐదు పశువుల వరకు ఈ బీమా పథకం వర్తిస్తుందన్నారు. దేశవాళీ, సంకరజాతి, ఆడ మగ పశువులకు రూ.30వేలు, నాటు జాతి ఆడ, మగ పశువులకు రూ.15వేలు, గొర్రెలు, మేకలు, పందులకు రూ.6వేలు బీమా సౌకర్యం కలుగుతుందని తెలిపారు. రైతులు తమ సమీపంలో ఉన్న రైతు భరోసా కేంద్రానికి వెళ్లి పశువుల వివరాలను నమోదు చేసుకుని రైతు వాటా ప్రీమియం ఆన్లైన్లో చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు దగ్గర్లో ఉన్న రైతు భరోసా కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు.

రైతులకు పలు అంశాలపై అవగాహన

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట

రిలయన్స్ ఫౌండేషన్, కొండెంపూడి కృషి విజ్ఞాన్ కేంద్రం ఆధ్వర్యంలో మల్టీ లొకేషన్ ఆడియో కాన్ఫరెన్స్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.రాజ్ కుమార్ వేసవి లోతు దుక్కులు ఆవశ్యకత, భూసార పరీక్షల ప్రాముఖ్యత వివరించారు. ప్రస్తుతం పంటలపై రైతుల సందేహాలను నివృతి చేశారు. ఇంజినీరు బాబు మాట్లాడుతూ వేసవి లోతు దుక్కులు గురించి, యంత్రీకరణ గురించి రైతుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ల్యాబ్ టెక్నీషియన్ స్రవంతి, మాట్లాడుతూ భూసార పరీక్షలు ఆవశ్యకత గురించి, పోషకాలు లభ్యత గురించి తెలిపారు. రిలయన్స్ ప్రతినిధులు జి.తిరుమల రావు, వి.వెంకటరాము, సుమారు 50 మంది రైతులు పాల్గొన్నారు.

టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి- అనకాపల్లి

ప్రధానమంత్రి టీబీ ముక్త భారత్‌లో భాగంగా శుక్రవారం తుమ్మపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు బి.మంజూష, డిఎల్ఏటి ఓ శారదాబాయ్ సమక్షంలో 18 మంది టీబీ వ్యాధిగ్రస్తులకు పోషకాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ జమ్ము శ్రీనివాసరావు, ఎంపి హెచ్ఎస్ బి.సంగమ్, ఎం.మాణిక్యాంబ, ఎస్‌టిఎల్ ఎం.పెంటయ్య, పీహెచ్ 2 బి.సత్యసుధ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ శిక్షణ తరగతులకు అనకాపల్లి నాయకులు

ప్రజాశక్తి-అనకాపల్లి : రాజస్థాన్ రాష్ట్రం మౌంట్ అబూలో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ శిక్షణా తరగతులకు అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ నాయకులు బోయిన భాను మూర్తి యాదవ్, మలపురెడ్డి కోటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా భానుమూర్తి యాదవ్ మాట్లాడుతూ దాదాపుగా 10 రాష్ట్రాల నుండి సుమారుగా 45 మంది హాజరైన ఈ శిక్షణా తరగతులకు దక్షిణ భారత దేశం నుండి తమ ఇద్దరికే అవకాశం లభించినట్లు చెప్పారు. మే 22-26 వరకు జరిగిన శిక్షణా కార్యక్రమంలో భారత రాజ్యాంగం, ప్రస్తుత భారత ఆర్థిక పరిస్థితి, దేశంలో బీజేపీ ప్రభుత్వం కులాలు మతాలు మధ్య చిచ్చు పెట్టే విధంగా ప్రవర్తిస్తున్న విధానం, భారత దేశ కుల వ్యవస్థలు, పౌరసత్వం, భారత దేశ సాంప్రదాయాలు, వివక్షణ ఎదుర్కోవడం మొదలగు అంశాలపై మానసిక నిపుణులు, విశ్వవిద్యాలయ ఆచార్యులు, సామాజిక వేత్తలు ప్రసంగించారని తెలిపారు. అనేక అంశాలపై బృంద చర్చలు జరిగాయన్నారు.

శరవేగంగా ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి -రావికమతం:మండల కేంద్రంలో ఆర్ అండ్‌బి రోడ్డు కిరువైపులా ఉన్న ఆక్రమణలను శరవేగంగా తొలగిస్తున్నారు. రెవెన్యూ, పోలీసు, ఆర్ అండ్‌బి, పంచాయతీ అధికారులు దగ్గరుండి ఆక్రమణలను జెసిబి సహాయంతో పూర్తిగా తొలగించారు. రోడ్డుకిరువైపులా రోడ్డు ఆక్రమణలో ఉన్న కొంతమంది స్వచ్ఛందంగా వారికి వారే తొలగించుకున్నారు. ఈ విషయంలో రాజీ పడకుండా అధికారులు నిష్పక్షపాతంగా పనులను ముమ్మరంగా చేపట్టారు. దీంతో ఆక్రమణదారులకు కొంత అసౌకర్యం కలిగినప్పటికీ పూర్తిగా ఆక్రమణలు తొలగించే సరికి రోడ్డు పూర్తి స్థాయిలో వెడల్పుగా మారింది. ఆర్ అండ్ బి రోడ్డు మధ్య నుంచి రోడ్డుకిరువైపులా 30 అడుగుల చొప్పున రోడ్డు మార్జిన్‌లో ఉన్న ఆక్రమణలను తొలగింపు చేస్తున్నారు.గతంలో ఉన్న డ్రైనేజీ వ్యవస్థ ఎంతవరకు ఉందో అంతవరకు పూర్తిగా తొలగించారు. పాత డ్రైనేజీ వ్యవస్థ మరమ్మతులు చేపట్టడంతో పాటు పూడిక తీయడం, డ్రైన్ సిస్టం లేని వద్ద కొత్త డ్రైను ఏర్పాటు చేయడానికి ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఎస్టిమేట్లు తయారు చేసి పనులను పూర్తి చేయడం జరుగుతుందని సంబంధిత పంచాయతీ, ఆర్డబ్ల్యూఎస్, ఆర్అండ్‌బి, రెవెన్యూ అధికారులు తెలిపారు. మండల కేంద్రంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి గుర్రయ్యకట్టు వరకు పూర్తి స్థాయిలో ఆక్రమణలు తొలగిస్తూ డ్రైనేజీ వ్యవస్థను పూర్తి చేసేందుకు ఏర్పాట్లను చేపట్టారు. రోడ్డు ఆక్రమణలతో పాఠశాల విద్యార్థులు స్కూలుకు వెళ్లేటప్పుడు, వచ్చేటప్పుడు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. తొలగిస్తున్నటువంటి ఆక్రమణల చెత్తాచెదారాన్ని జెసిబి, ట్రాక్టర్ సహాయంతో వెంట వెంటనే డంపింగ్ కు తరలిస్తున్నారు. గతంలో బస్సులు, పలు రకాల వాహనాలు తప్పుకునేందుకు వాహన చోధకులు పలు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి నుండి బయటపడే అవకాశం నెలకొందని పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రొక్లయినర్‌తో తొలగిస్తున్న షాపు

రేషన్ ఇప్పించరూ..

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన విభిన్న ప్రతిభావంతుడు యలమంచిలి కాముడు తనకు 6 నెలల క్రితం నుండి రేషన్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. నిరుపేదనని, రేషన్ ఇవ్వకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నానని ఆవేదన వెలిబుచ్చాడు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్య పరిష్కారానికి మార్గం చూపలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు రేషన్ సరుకులు ఎందుకు ఇవ్వ లేదో అర్థం కాలేదన్నాడు. శుక్రవారం ఉపమాకలో విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు కొప్పిశెట్టి హరిబాబు దృష్టికి దివ్యాంగుడు సమస్యను తీసుకువెళ్లాడు. రేషన్ సరుకులు ఇచ్చే విధంగా చూడాలని కోరాడు. అధికారుల దృష్టికి తీసుకువెళ్లి రేషన్ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని హరి హామీ ఇచ్చారు.



కార్డు ఇస్తున్న వికలాంగుడు

పనులు పరిశీలిస్తున్న ఎంపిడిఒ

డ్రెయినేజీ పనుల పరిశీలన

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని ఎన్.నరసాపురం గ్రామంలో పంచాయతీ నిధులతో చేపడుతున్న డ్రెయినేజీ నిర్మాణ పనులను ఎంపీడీవో సీతారామరాజు, ఈఓపిఆర్‌డి వెంకటనారాయణ పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు.అనంతరం చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చిన్నబ్బాయి, పంచాయతీ కార్యదర్శి బాబురావు పాల్గొన్నారు. బుచ్చి రాజుపేటలో సంపద తయారీ కేంద్రానికి సంబంధించిన స్థలాన్ని పరిశీలించారు. కేంద్రం నిర్మాణ పనులను ప్రారంభించాలని సర్పంచ్ శ్రీనివాసరావును కోరారు.

పరామర్శిస్తున్న అయ్యన్న

అయ్యన్న పరామర్శ

ప్రజాశక్తి-గొలుగొండ:చోద్యం సర్పంచ్ గోపాలకృష్ణ బావ రామచంద్ర నాయుడు అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు శుక్రవారం కుటుంబీకులను పరామర్శించారు .కుటుంబానికి ఎటువంటి సహాయం అవసరమైనా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల రాజేష్, తెదేపా మండల పార్టీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు ఉన్నారు.

సకాలంలో పోషకాహారం అందించాలి

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని ఎన్.నరసా పురం, చందనాడ, బుచ్చిరాజుపేట గ్రామాల్లో శుక్రవారం అంగన్వాడి కేంద్రాలను ఎంపీడీవో సీతారామరాజు, ఐసిడిఎస్ పిఓ శ్రీవిద్య, ఈఓపి ఆర్ డి వెంకటనారాయణ పరిశీలించారు. రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు సకాలంలో పోషకాహారం అందించాలని సూచించారు.

కోటవురట్ల: మండలంలో కొత్తపల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్3, ఇటీవల చేపట్టిన నాడు నేడు పనులను శుక్రవారం ఎంపీడీవో చంద్రశేఖర్ పరిశీలించారు. చేపట్టిన పనుల వివరాలు, ఖర్చులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో అంగన్వాడి సెంటర్లను పరిశీలించి స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోషక విలువలతో కూడిన ఆహారం సకాలంలో అందజేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాఘవ, మాజీ సర్పంచ్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న ఎంపిడిఒ

పలుచోట్ల వేసవి విజ్ఞాన శిబిరాలు

నర్సీపట్నంలో యోగా చేస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి -కోటవురట్ల:స్థానిక శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా శుక్రవారం చిన్నారులతో పుస్తకాలు చదివించారు. విద్యార్థులతో తేలికపాటి యోగాసనాలు చేయించారు. ఈ సందర్భంగా శాఖ గ్రంథాలయ అధికారి అప్పలనాయుడు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నంటౌన్:

స్థానిక గ్రంథాలయంలో విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు ప్రభాకరరావు పిల్లలకు యోగాలో శిక్షణ ఇచ్చారు. కె.ఎల్లవరం ఇంగ్లీషు టీచరు కనకరాజు మానవ జీవన విలువలపై వివరించారు. నర్సీపట్నం గవర్నమెంట్ హైస్కూల్ డ్రాయింగ్ టీచర్ రవికుమార్ రంగులు అద్దటంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ దమయంతి, పిల్లలు పాల్గొన్నారు.

గొలుగొండ:విద్యార్థులకు పుస్తక పఠనం ముఖ్యమని గ్రంథాలయ అధికారి రాజబాబు అన్నారు. గొలుగొండ శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం సందర్భంగా విద్యార్థులకు పుస్తక పఠనంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పుస్తక పఠనం ద్వారానే విజ్ఞానాన్ని సంపాదించుకోవచ్చనన్నారు. విద్యార్థులకు కథలు చెప్పించి, మ్యూజికల్ చైర్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

ములగాడ : బాలల అక్రమరవాణా రోజురోజుకూ పెరిగిపోతున్న నేపథ్యంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎన్ఎస్ఎస్‌జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక శాఖాగ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా బాలల అక్రమరవాణా,మిస్సింగ్ కేసులు, అత్యాచార ఘటనపై చర్చించి, పాఠకులకు అవగాహన కల్పించారు. దీనిపై ప్రభుత్వాలు, స్వచ్ఛందసంస్థలు దృష్టి పెట్టాలన్నారు. అనంతరం బాలల అక్రమ రవాణాపై గ్రూపు చర్చలు నిర్వహించి అభిప్రాయాలను తెలుసుకున్నారు సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రముఖ రచయిత కె.సత్తిరాజు చిన్నారులకు పలు కథలను చెప్పారు. జాతీయ సేవా పథకం వాలంటీర్ లావణ్య ఆధ్వర్యంలో పిల్లలకు బృంద గేయాలాపనపై శిక్షణ ఇచ్చారు. గ్రంథాలయాధికారి వి.అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

సింహాచలం : వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా అడివివరం గ్రంథాలయంలో విద్యార్థులకు గ్రామీణ ఆరోగ్య కేంద్రం వైద్యులు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వేసవిలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు గ్రంథాలయ అధికారి నరసింహం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంచిపెట్టారు.

కోటవురట్లలో...

అచ్యుతాపురం:

అచ్చుతాపురం గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు శుక్రవారం కొనసాగాయి. గ్రంథాలయ అధికారి దొడ్డి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు అంశాల పైన విజ్ఞానాన్ని పెంపొందించే విధంగా బోధించారు. రిసోర్స్ పర్సన్ లక్ష్మణ్ రావు జాతీయ జెండా మూడు రంగులు వాటి విశిష్టత వంటి వాటిపై వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బెలూన్స్ ఇచ్చి ర్యాలీ నిర్వహించారు.

సారా పులుపు ధ్వంసం

ప్రజాశక్తి-రావికమతం :మండలంలో నాటు సారా తయారీ స్థావరాలను గుర్తించి పులుపును పూర్తిగా ధ్వంసం చేయడం జరుగుతుందని రావికమతం ఎస్ఐ ఉమామేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో మరుపాక పంచాయతీ రాయవరం గ్రామ పరిసర ప్రాంతంలో 600 లీటర్ల నాటు సారా పులుపును పూర్తిగా ధ్వంసం చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయం పై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సారా డ్రమ్ముల్లో పోలీసులు

విద్యుత్ సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి- రావికమతం:మండలంలో కవగుంట గ్రామంలో నెలలుగా నెలకొన్న విద్యుత్ సమస్యకు పరిష్కారం అయ్యిందని సర్పంచ్ దాసరి సూర్య కుమారి వరహాలు అన్నారు. గ్రామంలో కొందరి ఇళ్లపై విద్యుత్ తీగలు ఉండటంతో ఆయా కుటుంబ సభ్యులు కొన్ని నెలలుగా భయ భ్రాంతులకు గురయ్యారు. ఈ విషయంపై సర్పంచ్ స్థానిక శాసనసభ్యుల కరణం ధర్మశ్రీ దృష్టికి తీసుకు వెళ్ళటంతో వెంటనే స్పందించిన ఆయన ఏఈను ఆదేశించారు. దీంతో సిబ్బంది నూతనంగా విద్యుత్ తీగలను అమర్చారు.దీంతో ఆయా కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ట్రాన్స్ఫార్మర్ అమర్చి లో ఒల్టేజీ సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ శివాజీ, గ్రామ హెల్పర్ వెంకటి పాల్గొన్నారు.

పనులు చేయిస్తున్న సూర్యకుమారి

పనులను పరిశీలిస్తున్న ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్

విద్యుత్ అంతరాయంతో అవస్థలు

ప్రజాశక్తి -కోటవురట్ల:గురువారం కురిసిన అకాల వర్షానికి మండల వ్యాప్తంగా 24 గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచి పోవడంతో మండల వాసులు విలవిలలాడారు. తాగునీటికి అవస్థలు పడ్డారు. పలువురు దుకాణదారులు సైతం అవస్థలు పడాల్సి వచ్చింది. సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా లేక పోవడంతో కార్యాలయంలో సిబ్బంది ఆపసోపాలు పడ్డారు. గురువారం రాత్రి అంతా కరెంటు లేక పోవడంతో విషయం తెలుసుకున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబు శుక్రవారం మండలానికి చేరుకొని పనులు పునరుద్ధరణకు సిబ్బందితో పనులు వేగవంతం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పలు గ్రామాల్లో పిడుగులతో కూడిన గాలి వాన కారణంగా చెట్లు విరిగి విద్యుత్ లైన్‌పై పడిపోయాయన్నారు. ఎండపల్లి, తంగేడు, సుంకపూరు, కోటవురట్ల గ్రామాలలో దాదాపు 8 వరకు స్పిన్ ఇన్సిలేటర్స్ దెబ్బ తినడంతో ఆయా గ్రామాలలో ఆయా ప్రదేశాల వద్దకు వెళ్లేందుకు ఇబ్బంది పడాల్సి వస్తుందని తెలిపారు. కొన్ని గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ సునీల్ కుమార్, ఏఈ చంద్రమౌళి పాల్గొన్నారు.

29న ధర్నాను జయప్రదం చేయండి

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న సత్యనారాయణ

ప్రజాశక్తి-ఎస్.రాయవరం:జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కారానికి ఈ నెల 29న అనకాపల్లి కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యమ్ సత్యనారాయణ పిలుపునిచ్చారు. మండలంలో జేవి పాలెం గ్రామంలో ఉపాధి పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సదర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా చట్టంలో ఉన్న సదుపాయాలు తగ్గిస్తుందన్నారు. ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో రెండు లక్షల కోట్ల నిధులు పెంచాలని, గతంలో ఇస్తున్న 50శాతం వేసవి అలవెన్స్, పారలు, గుణనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నీడకు టెంట్లు, మెడికల్ కిట్లు, మజ్జిగ పంపిణీ చేసి పాతపద్ధతిలోనే పనులు నిర్వహించాలన్నారు. పే షిప్‌లు ఇచ్చి, ప్రతివారం పేమెంట్లు చేయాలన్నారు. ఈ సమస్యలపై చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని ఉపాధి కూలీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయుడు, మంగ, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

మునగపాక రూరల్:ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 29న అనకాపల్లి కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు వివి శ్రీనివాసరావు, మండల నాయకులు ఎస్ బ్రహ్మాజీ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ వద్ద గల పెద్ద కాలువ, పురిటి గడ్డ, పేటకట్టు ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధి కూలీలను శుక్రవారం కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కరపత్రాలను అందజేసి, వారితో కలిసి పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు, బ్రహ్మాజీ మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యూహాత్మకంగా నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. 9 ఏళ్ల కాలంలో ప్రతి ఏటా ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ వస్తుందన్నారు. ఈ ఏడాది మరీ అన్యాయంగా రూ.20 వేల కోట్లు తగ్గించిందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో రోజురోజుకు పనులు

గుల్లేపల్లిలో మాట్లాడుతున్న దేవుడు, ప్రసాద్

మునగపాకలో నినాదాలు చేస్తున్న కూలీలు

తగ్గిపోవడంతో ఉపాధి పనులు పట్ల కూలీలు మొగ్గు చూపడంతో సంఖ్య పెరిగిందని, ఈ నేపథ్యంలో బడ్జెట్లో నిధులు పెంచవలసింది పోయి తగ్గించడం దారుణమన్నారు.

కె.కోటపాడు : మండలంలోని గుల్లేపల్లి గ్రామంలో ఉపాధి పని జరుగుతున్న చెరువు వద్దకు ప్రజా సంఘాల మండల కన్వీనర్ ఎర్ర దేవుడు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు గాడి ప్రసాదు శుక్రవారం వెళ్లి కూలీలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి కూలీల పొట్టకొడుతుందని విమర్శించారు. ఉపాధి నిధులను వేరే పనులకు మళ్లించరాదని, ప్రతి కుటుంబానికి ఏడాదికి 200 పని దినాలు కల్పించాలని, మంచినీళ్లు, పనిముట్లకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీటి సాధనకు కలెక్టరేట్ వద్ద 29న జరిగే ధర్నాకు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్ల జయరాం, లక్ష్మి, సిరికి అంజమ్మ, రాళ్లపల్లి లక్ష్మి, జి ఈశ్వరమ్మ, మల్ రెడ్డి చంద్రిక, లీల, విజయలక్ష్మి, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న మత్స్యకారులు

మత్స్యకారుల అర్ధనగ్న ప్రదర్శన

ప్రజాశక్తి -నక్కపల్లి:హెటిరో డ్రగ్స్ కంపెనీకి పైపు లైన్ వేసుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పలరాజు, మత్స్యకారులు డిమాండ్ చేశారు. పైపులైన్‌కు వ్యతిరేకంగా మత్స్యకారులు శాంతియుతంగా తలపెట్టిన దీక్ష 541వ రోజుకు చేరింది. శుక్రవారం శిబిరం వద్ద మత్స్యకారులు పైపులైనుకు వ్యతిరేకంగా అర్ధనగన ప్రదర్శనతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ, మత్స్యకారులు చేస్తున్న జీవన పోరాటంలో న్యాయం ఉందని, దీనిపై వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పైపు లైన్‌కు హెటిరో డ్రగ్స్ కంపెనీకి ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వేసిన పైపు లైన్‌తో ఉపాధి కోల్పోయి వలసలు పోతుంటే, రెండో అతి పెద్ద పైపులైను వేస్తే పూర్తిగా ఉపాధి కోల్పోయి గ్రామాలు ఖాళీ చేసి వెళ్ళిపోవలసిన పరిస్థితులు ఏర్పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృతద్ధి పేరుతో ఈ విధంగా మత్స్యకారుల ఉపాధిని దెబ్బ తీసి, వారి జీవితాలను నాశనం చేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మత్స్యకారుల పట్ల ఏ పాటి చిత్తశుద్ధి ఉన్నా వెంటనే పైపులైను వేసుకోవడానికి ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడి నానాజీ, పిక్కి తాతీలు, గోసల స్వామి, చేపలు సోమేష్, వాసుపల్లి స్వామి, బొంది నూకరాజు, మైలపల్లి బాపూజీ, మైలపల్లి శివాజీ, కందాల నూకరాజు, చోడిపల్లి అప్పలరాజు, వాసుపల్లి నూకతాత పాల్గొన్నారు.

విశాఖ రైల్వే స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ మనోజ్ శర్మ శుక్రవారం విశాఖ రైల్వే స్టేషన్‌లోని సౌకర్యాలు, అభివృద్ధి ప్రాజెక్టులను సమగ్రంగా పరిశీలించారు. స్టేషన్‌లో రైల్వే అధికారులతో మాట్లాడి పలు అంశాలపై అభిప్రాయాలు తీసుకున్నారు. అనంతరం స్టేషన్‌లోని జ్ఞానాపురంవైపు జరుగుతున్న స్టేషన్ పునరాభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గతిశక్తి అధికారులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. ప్రణాళికల అమలుపై చర్చించారు. అనంతరం సెల్ఫ్‌ప్రొపెల్డ్ ఇన్‌స్పెక్షన్ కార్, జిఎం మార్షలింగ్ యార్డ్‌లు, కోచింగ్ యార్డ్, గోపాలపట్నం యార్డ్, సింహాచలం నార్త్ యార్డ్ వంటి కీలకమైన ప్రాంతాలను తనిఖీ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న కార్యక్రమాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లోని రైల్వే సైడింగ్‌లను పరిశీలించి మౌలిక సదుపాయాల అభివృద్ధి, కార్యకలాపాలు, వ్యాపార విస్తరణ ప్రణాళికల గురించి వైజాగ్ స్టీల్‌ప్లాంట్ సిఎమ్‌డి అతుల్ భట్‌తో చర్చలు జరిపారు. అదానీ గంగవరం పోర్టు జిఎం మనోజ్ శర్మ, ఇతర అధికారులతోనూ సమావేశమయ్యారు. పోర్టులోని సైడింగ్‌లను పరిశీలించారు. చివరగా దువ్వాడ రైల్వేస్టేషన్‌ను సందర్శించారు. ఆయన వెంట డివిజనల్ రైల్వే మేనేజర్ అనుప్ సత్పతి, తదితరులు ఉన్నారు.

పరిశీలిస్తున్న జనరల్ మేనేజర్ మనోజ్‌శర్మ

785వ రోజుకు ఉక్కు జెఎసి దీక్షలు

ప్రజాశక్తి -కలెక్టరేట్:ప్రభుత్వ రంగంలోని వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మివేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని ఇప్పటికైనా మార్చుకోవాలని, స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని తాము తీవ్రంగా ప్రతిఘటిస్తామని వైఎస్ఆర్‌టియు స్టీల్‌ప్లాంట్ ప్రధాన కార్యదర్శి వై.మస్తానప్ప అన్నారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యాన చేపట్టిన రిలేదీక్షలు శుక్రవారానికి 785వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో వైఎస్ఆర్‌టియు కార్యకర్తలు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌కు తక్షణ సాయంగా రూ.5 వేల కోట్లను కేంద్రం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు జివి.రమణారెడ్డి, సహాయ కార్యదర్శి దాసరి పుల్లారావు, ఉపాధ్యక్షులు మరిపి జగ్గారావు, ఎయు మాజీ ప్రొపెసర్ ఎస్.సూరప్పడు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ శత జయంతి: ఉత్సవాలను అడ్డుకోవడం తగదు

టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు అయ్యన్నపాత్రుడు

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాలకు రాజమండ్రి వస్తున్న తెలుగు తమ్ముళ్లను అడ్డుకుంటే ప్రతిఘటిస్తామని తెలుగుదేశం పార్టీ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, నందమూరి తారక రామారావు శతజయంతోత్సవాలలో భాగంగా ఇప్పటికే రాష్ట్రంలోనూ, దేశంలోనూ, విదేశాలలోనూ అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. దీనిలో భాగంగానే రాజమండ్రి వేదికగా ఈనెల 27, 28 తేదీలలో భారీ ఎత్తున నిర్వహిస్తున్నందున ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో తెలుగువారికి గుర్తింపును నందమూరి తారక రామారావు తీసుకు వచ్చారని అలాంటి మహనీయుడు జయంతిని రాజమండ్రిలో నిర్వహిస్తుంటే సైకో ముఖ్యమంత్రికి ఆందోళన పుట్టుకుందని విమర్శించారు. ఈ నేపథ్యంలోనే రాజమండ్రిలో రోజూ గొడవలు, అల్లర్లు సృష్టిస్తున్నారన్నారు. రామారావు పెక్సీలకు అడ్డంగా వేరొక ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేసి రాక్షసత్వాన్ని చాటుకుంటున్నారని

దుయ్యబట్టారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు వస్తున్న క్రమంలో ఆర్టీసీ బస్సులను వెళ్లకుండా ఆపు చేయడం దుర్మార్గమన్నారు ఆర్టీసీ బస్సులను ఏ కార్యక్రమానికైనా, ఏ పార్టీకైనా ఇవ్వడం ఆనవాయితీగా వస్తుందన్నారు. విజయవాడలో జరిగిన వైసిపి కార్యక్రమానికి 200 బస్సులు,, అమరావతిలో 700 బస్సులతో ప్రజలని తరలించారని తెలిపారు. అలాంటిది నందమూరి జయంతికి బస్సులు ఇచ్చేందుకు ఎందుకు అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆగ్రహించారు. ఇలాంటి రాక్షసత్వం మనస్తత్వం ఉన్న ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు బుద్ధిచెప్పాలన్నారు. స్కూలు బస్సులు ఇస్తే ఆ స్కూల్ రద్దు చేస్తామంటూ యాజమాన్యాలను బెదిరిస్తున్నారని వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు.ఆరు నెలల్లో ఇంటికి పోతాడని భయం పట్టుకుందని దీనికి పోలీసులు సహకరించడం చాలా దుర్మార్గమన్నారు. ప్రజలు, నాయకులు వాహనాల్లో తరలి రావాలని పిలుపునిచ్చారు.

ఎపికి ప్రత్యేక హోదా ఇవ్వాలి

ఆమ్‌ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ సీతల్ మదన్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : రాష్ట్ర విభజన సందర్భంలో కేంద్రం ఇచ్చిన హామీ మేరకు ఎపికి ప్రత్యేక హోదా ఇచ్చి తీరాలని ఆమ్‌ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ సీతల్ మదన్ డిమాండ్ చేశారు. శుక్రవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విభజన హామీలను మోడీ సర్కారు నెర వేర్చాలన్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ తగదన్నారు. కార్యక్రమంలో పార్టీ నగర కన్వీనర్ సాహు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.